నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 27, ఏప్రిల్ 2023 16 పేజీలు



## జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలిపై దాడి

### కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఘటన



3లో...







## పంట నష్టం.. ఎంతే?

ఆరుగాలం కష్టించి పండించిన పంటలు వర్షార్పణం విలపిస్తున్న రైతన్న నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్

### అంచనా వేస్తున్న అధికారులు

గత నాలుగైదు రోజులుగా సూర్యాపేట జిల్లాలోని పలు మండలాల్లో కురిసిన అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులకు వరి పైర్లు నేలకొరిగాయి. మామిడి తోటలు దెబ్బతిన్నాయి. కాగా రైతుల పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం జరిగిన పంటల నష్టాన్ని అంచనా వేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. దీంతో సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ఏ ఏ మండలాల్లో ఎంత మేరకు పంట నష్టం జరిగిందో అంచనా వేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించడంతో రెండు రోజులుగా వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు పంటల నష్టాన్ని అంచనా వేస్తున్నారు.



2లో..

నడిగూడెం, ప్రభాతవార్త

రైతులు ఎన్నో వ్యయప్రయాసలకు లోనై ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతికొచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ

## ఎదురు చూపులు ఇంకెన్నాళ్ళు..

### ఐదేళ్లుగా పర్సన్ ఇంచార్జిల పర్యవేక్షణలో కొనసాగుతున్న చేనేత సంఘాలు

గుండాల ప్రభాతవార్త: చేనేత సహకార సంఘాలకు ఎన్నికలను ఇంకెన్నేళ్ళు వాయిదా వేస్తారని పలువురు చేనేత కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఐదేళ్లకు ఒకసారి నిర్వహించాల్సిన చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. కాగా గత 5 ఏళ్లుగా గడువును పొడిగిస్తూ ప్రభుత్వం చేనేతరంగాన్ని నిర్వీర్యం చేస్తోందనే విమర్శలు వస్తున్నాయి.



2018 ఫిబ్రవరి 12వ తేదీ నాటికి చేనేత సహకర సంఘాల పాలకవర్గాల గడువు ముగిసినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను వాయిదావేస్తూ వస్తోంది. గతంలో ఉన్న పాలకవర్గాలకే పర్సన్ ఇన్చార్జీగా బాధ్యతలు అప్పగిస్తూ వస్తోంది. ఆరు మాసాల ఒక్కోసారి పర్సన్ ఇంచార్జ్ కమిటీని పొడిగింపు చేస్తూ వస్తున్నారు. ఫిబ్రవరి 10 నుంచి ఆగస్టు 9 2023 మరోసారి కమిటీ కాలవ్యవదిని పొడిగిస్తూ ఈనెల 17న ఉత్తర్వులు జారీ చేసింది. అయినా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్నికల నిర్వహణపై ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో ఉమ్మడి జిల్లాలోని చేనేత సహకార సంఘాలకు

2లో...

## అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను,ఏఆర్‌ఓలను నియమించాలి





### : రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ

రానున్న ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను ఏఆర్‌ఓలను నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్దేశించి నమూనాలో మూడు రోజులలో పంపించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్,

2లో...



## జాతీయ రహదారిపై రూ.420.26 కోట్లతో హాట్ స్పాట్స్ అభివృద్ధి

-ప్రమాదాలు జరిగే 19 హాట్ స్పాట్స్‌ను గుర్తించిన జాతీయ రహదారుల అధికారులు

-హర్షం వ్యక్తం చేసిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి

భువనగిరి ప్రభాతవార్త:

హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65 వాహనాల రద్దీ పెరిగి నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరిగి రక్తసిక్తమై ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోతూ ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్న నేపథ్యంలో ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల అధికారులు

2లో...



క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న..

## ముఠా అరెస్టు

### 9 మంది నిందితుల రిమాండ్

ప్రభాతవార్త, నల్లగొండ

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న 9 మంది ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించి వారి వద్ద నుండి రూ. 1.12 కోట్లు



2లో...

# పంట నష్టం ఎంత?

(మొదటి పేజీ తరువాయి..)

గత నాలుగైదు రోజులుగా సూర్యాపేట జిల్లాలోని పలు మండలాల్లో కురిసిన అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులకు వరి పైర్లు నేలకొరిగి మామిడి తోటలు దెబ్బతిన్నాయి. రైతుల పరిస్థితులను గుర్తించిన ప్రభుత్వం జరిగిన పంటల నష్టాన్ని అంచనా వేయాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించింది. దీంతో సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ఏ ఏ మండలాల్లో ఎంత మేరకు పంట నష్టం జరిగిందో అంచనా వేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించడంతో రెండు రోజులుగా వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు పంటల నష్టాన్ని అంచనా వేస్తు_న్నారు. మండలాల్లో కూడా సంబంధిత శాఖ అధికారులు ఇదే పనిలో నిమగ్నమయ్యారు. నివేదికలు సమర్పించగానే ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెద్ద ఎత్తున రైతులు నష్టపోయినందున ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించనుంది. జిల్లాలోని జాజిరెడ్డిగూడెం మండలంలో వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులకు భారీ నష్టం వాటిల్లింది. వరితో పాటు మామిడి తోటలు దెబ్బతిన్నాయి. పలువురి ఇళ్ల పైరేకులు లేచిపడ్డాయి. పెంకుటిళ్లు దెబ్బతిన్నాయి. విద్యుత్ స్తంభాలు వంగాయి. ధాన్యపు రాశులపై వడగండ్లు కూడా పడ్డాయి. ఐకెపి కేంద్రాల్లోని ధాన్యం తడిచి ముద్ద అయింది. మేళ్లచెరువు మండలంలోని ఐకెపి కేంద్రాల్లో ధాన్యంపై కప్పిన పట్టాలు ఈదురుగాలులకు లేచిపోయి వర్షానికి ధాన్యం తడిచింది. తిరుమలగిరి, కోదాడ, ఆత్మకూరు(ఎస్), మునగాల, నడిగూడెం, చివ్వెంల, హుజూర్‌నగర్, తుంగతుర్తి మండలాల్లోని పలు గ్రామాల్లో వరా షలు, వడగండ్లు, ఈదురుగాలులు భీభత్సాన్ని సృష్టించాయి. కొన్ని గ్రామాల్లో మొక్కజొన్న పైర్లు కూడా నేలకొరిగాయి. కళ్లాల్లో ధాన్యం తడిచింది. ఈ క్రమంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు పంటల నష్టాన్ని అంచనా వేస్తున్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ జాజిరెడ్డిగూడెం మండలం వేల్పుచెర్లలో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పరిస్థితిని సమీక్షించారు. అడిషనల్ జాయింట్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ ఆత్మకూరు(ఎస్) మండలంలోని కందగట్ల గ్రామంలో నేలకొరిగిన వరి పైర్లను క్షేత్రస్థాయిలో పరిశృలించారు. జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్, ఉద్యానవనశాఖ అధికారులు కూడా జరిగిన పంటల నష్టాన్ని అంచనా వేశారు. ఎన్ని ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మామిడి తోటలకు నష్టం వాటిల్లిందో అంచనా వేస్తున్నారు. ఎన్ని విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఇళ్లు ధ్వంసం అయ్యాయో లెక్కిస్తున్నారు. అధికారులు నివేదికలను కలెక్టర్‌కు అందజేయనున్నారు. అనంతరం పరిహారం మంజూరుకు ప్రభుత్వానికి నివేదిస్తారు. ప్రభుత్వం అన్ని విధాల రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి కూడా హామీ ఇచ్చారు. బుధ వారం జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, మిల్లర్లుతో మంత్రి సమావేశం నిర్వహి ంచారు. ధాన్యం కొనుగోళ్ల వేగవంతంతో పాటు తడిసిన ధాన్యాన్ని కొను గోలు చేయాలని ఆయన సూచించారు. ఇదిలా ఉండగా తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి నష్టపోకుండా ఉండేందుకు వెంటనే నష్టపరిహారం ప్రకటించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# పథకాలు మైనార్టీలకు చేరేలా కృషి చేయాలి

**: జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహజాది**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు మైనార్టీలకు చేరేలా కృషి చేయాలని జాతీయ మైనార్జీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహజాది అధికారులను కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాన మంత్రి నూతన 15 సూత్రాల కార్యక్రమం మైనార్టీల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు మైనార్టీలకు కోసం అమలు చేస్తున్న ముఖ్యంగా ఐసిడిఎస్, సర్వశిక్ష అభియాన్, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, మదర్సా విద్యా ఆధునీకరణ, మైనార్టీలకు ఆర్థిక, ఉపాధి రంగాలలో సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపరచడం వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రధాన మంత్రి నూతన 15 సూత్రాల కార్యక్రమం అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకొని ప్రభుత్వ యంత్రాంగంలో వివిధ శాఖలో ఉన్నతాధికారులుగాపని చేస్తున్న వారు పేద ప్రజల అభివృద్ధికి అంకితబావంతో విధులు నిర్వర్తించాలని ఆమె అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను మైనార్టీ సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను మైనార్టీలు నూటికి నూరు శాతం ఉపయోగించుకునేలా వారికి చేరువ చేయాలని అన్నారు. మైనార్టీలకు వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించి ఆయా పథకాలపై ఒక చిన్న పుస్తకం రూపంలో రూపొందించాలని ఆమె ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న షాదీ ముబారక్ పథకాన్ని అర్హులైన ప్రతి మైనార్టీ కుటుంబాలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. మైనార్టీ శాఖద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయము, స్కాలర్‌షిప్‌లు, స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలు మొదలగు వాటి గురించి తెలుసుకున్నారు. మైనార్టీల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మైనార్టీ పాఠశాలల్లో ఉర్దూ మీడియం పాఠశాలల్లో సరిపోయే విధంగా టాయిలెట్స్




ఉన్నాయా అని ప్రశ్నించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారా చేసినట్లయితే మెనూ ప్రకారం ఆయా పదార్థాలను అందజేస్తున్నారా అని డీఈఓ ను అడిగి తెలుసుకున్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా మైనార్టీ చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. అమ్మాయిలు చిన్న వయస్సులో పెళ్లి చేసుకోకుండా చదువుకొని స్థిరమైన ఉద్యోగం సాధించి వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడినప్పుడే పెళ్ళిళ్లు చేసుకునేలా అధికారులు కౌన్సిలింగ్‌లు ఇవ్వాలని ఆమె సూచించారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని రెవెన్యూ,వక్ఫ్‌బోర్డు అధికారులను కోరారు. నల్లగొండ పట్టణంలోని సయ్యద్ హజ్రత్ లతిపుల్లాషాఖాద్రి దర్గాకు సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆమె తెలిపారు. అదే విధంగా దర్గాను వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో కాకుండా ముతావలిగా కొందరు ప్రకటించుకొని దర్గాకు వచ్చే పేద వాటి నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉందని ఆ దర్గాను వారం రోజులుగా వక్ఫ్‌బోర్డు ఆధీనంలోకి తీసుకోవాలని, వెంటనే నియమ నిబంధనల అనుసరించి అర్హులైన ముతావలీ నియమించి వెంటనే చర్యలు తీసుకోవాలని వక్ఫ్‌బోర్డు అధికారిని ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి 15 పాయింట్ల అమల క్రిస్టియన్లకు కోసం క్రిస్మస్ రోజు నియోజకవర్గాల వారిగా వేడుకలు నిర్వహించి గిఫ్టలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ పోలీస్‌శాఖ తరపున మైనార్టీలకు రక్షణ కల్పిస్తూ ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం మైనార్టీ అధ్యాత్మీక నాయకులు ఎన్‌జీవోలతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశమయ్యారు. తొలుత జిల్లాకు చేరుకున్న జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలు సయ్యద్ షహజాదికి జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో మొక్కను అందచేసి స్వాగతం పలికారు. సమావేశంలో ఆర్‌డిఓ జయ చంద్రారెడ్డి, మున్సిపల్ కమీషనర్ రమణాచారి, మైనార్టీ సంక్షేమశాఖ అధికారి గోశిక, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను, ఏఆర్ఓలను నియమించాలి

జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం హైద్రాబాద్ నుండి జిల్లా కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ ఒకటి నుండి ఈవిఎం, వివిప్యాట్ల ఎఫ్.ఎల్.సి నిర్వహించాలని రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్ఎల్‌సిపూర్తి చేయాలని అన్నారు. ఎఫ్ఎల్‌సి నిర్వహణ అవసరమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రతి జిల్లా నుంచి నోడల్ అధికారి నియమించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ఉద్యోగులకు సిబ్బంది శిక్షణ అందించేందుకు రాష్ట్ర స్థాయి,జిల్లాస్థాయి మాస్టర్ ట్రయినర్ల నియామక ప్రతిపాదనలు ఏప్రిల్ నెలాఖరు వరకు అందించాలని అన్నారు.ఫోటో సిమిలర్ఎంట్రి కింద తొలగించిన ఓట్ల వివరాలు, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలన పురోగతిపై జిల్లాల వారిగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి ఓటర్ నమోదు చేరికలు తొలగింపు దరఖాస్తులు పరిష్కారంపై వివరిస్తూ మినెట్స్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటినాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ సప్లిమెంటరీ ఓటరు జాబితా విడుదల చేయాలని,జిల్లాలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరుగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఓటింగ్ తక్కువ జరిగిన నమోదయిన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళిక తయారుచేసుకోవాలని, జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో స్వీప్ యాక్టివిటిస్ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనలు పకడ్బందీగా పాటిస్తూ సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల సంబంధించి ఆర్ఓఏఆర్ఓల ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఎన్నికల శిక్షణ కోసం స్టేట్ జిల్లా మాస్టర్ ట్రైనర్‌ల ప్రతిపాదనలు పంపించనున్నట్లు తెలిపారు. జూన్ ఒకటి నుండి ఈవియంల ఎఫ్ఎల్‌సి నిర్వహిస్తామని ఎన్నికల నమోదు క్లెయిమ్స్ పరిష్కరిస్తామని అన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు,జెడ్పి సీఈఓ ప్రేమకరణ్‌రెడ్డి, అర్ఎల్‌ఏ యూనిట్1 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదురుచూపులు ఇంకెన్నాళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఎదురుచూపులు తప్పడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సహకార, పవర్ లూమ్లు కలిపి మొత్తం 84 సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో 25,800 మంది కార్మికులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 44 సహకార సంఘాలు, ఏడు పవర్ లూమ్ సంఘాలు ఉన్నాయి. ఇందులో మొత్తం 18,882 మంది చేనేత కార్మికులు ఉన్నారు. మగ్గం నేసే కార్మికులు 6,294 మంది ఉండగా, చేనేత అనుబంధ రంగంలో పనిచేస్తున్నవారు 12,588 మంది ఉన్నారు. ఈ సంఘాలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. 2013 ఫిబ్రవరి 12న ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి పర్సన్ ఇంచార్జిలను నియమించింది. అప్పటి నుంచి ప్రతీ ఆరు నెలలకు వారి గడువు కూడా గత నెల 10వ తేదీతో ముగిసింది. కానీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి తరుణంలో సహకార సంఘాలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహింస్తూందా లేక మరో దఫా కూడా పొడిగిస్తుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పాలకవర్గాల గడువు పూర్తయి ఐదేళ్లు ఆవుతున్నా ఎన్నికలు నిర్వహించకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుంది. చేనేత కార్మికులు నిత్యం సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పలువురు చెరుతున్నారు.

# జాతీయ రహదారిపై రూ.420.26 కోట్లతో హాట్ స్పాట్స్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)

విజయవాడ హైదరాబాద్ రహదారిపై ప్రమాదాలు జరిగే 19 హాట్సా స్పాట్‌ను రూ.420.26 కోట్ల ఖర్చుతో అభివృద్ధి పనులకు త్వరలో కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నది. ఈ 19 హాట్ స్పాట్‌లో వంతెనల వాహనాల అండర్ పాసులు, జంక్షన్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... పెద్ద కాపర్తికి రూ.29.90 కోట్లు, చిట్యాల రూ.42.18 కోట్లు, నల్గొండ క్రాస్ రోడ్డు, కట్టంగూర్ రూ.0.26 కోట్లు, కొర్లపహాడ్ రూ.5.96 కోట్లు, ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల, జనగాం క్రాస్‌రోడ్డు రూ.58.44 కోట్లు, ఈనాడు ఎదురుగా రూ.27.97 కోట్లు, దురజ్పల్లి రూ.2.80 కోట్లు, ముకుందాపురం రూ.13.86 కోట్లు, ఆకుపాముల రూ.2.116 కోట్లు, కొమరబండ క్రాస్ రోడ్డు రూ.31.01 కోట్లు, కటకమ్మగూడెం రూ.10.89 కోట్లు, మేళ్ళ చెరువు రూ.0.46 కోట్లు, శ్రీరంగాపురం రూ.8.50 కోట్లు, రామాపురం క్రాస్ రోడ్డు రూ.30.26 కోట్లు, నవాబుపేట రూ.0.21 కోట్లు, చౌటుప్పల్ రూ.114.40 కోట్లు, టేకుమట్ల రూ.41.02 కేటాయించినట్లు వివరించారు.

**-భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం**

విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై తరచుగా ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. రహదారిని ఆరు లైన్లుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాను పలుసార్లు వినతిపత్రాలు అందజేసి కోరిన నేపథ్యంలో జాతీయ రహదారిపై ప్రమాదవ స్థలాలను 19 గుర్తించి 420.26 కోట్ల ఖర్చుతో అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్య పట్ల ఎంపీ కోమటిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి నితిష్ గడ్కారీలాకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే జాతీయ రహదారిని ఆరులైన్లగా అభివృద్ధి చేస్తుందని ఎంపీ ఆశాభాగ వ్యక్తం చేశారు. గుర్తించిన 19 హాట్ స్పాట్స్‌ను అభివృద్ధి చేసిన నేపథ్యంలో ప్రమాదాలు జరగవని ప్రయాణికులు క్షేమంగా వారి వారి గమ్యస్థానాలకు చేరుకుంటారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న ముఠా అరెస్టు

(మొదటి పేజీ తరువాయి..)

నగదు, రూ. 30 లక్షలు విలువ చేసే రెండు కార్లు, 14 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ కె. అపూర్వరావు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. ఈ నెల 25న మిర్యాలగూడ వన్‌టౌన్ పరిధిలోని మయూరినగర్ హౌజింగ్ బోర్డులోని సాయిదత్తా అపార్టుమెంట్‌లోని ప్లాట్ నెంబర్ 303లో చట్టవిరుద్ధంగా బెట్టింగ్ నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు మిర్యాలగూడ వన్‌టౌన్ సీఐ రాఘవేందర్, ఎస్ఐ శివతేజ్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, స్పెషల్ టీమ్ ఎస్ఐ విజయ్‌కుమార్, మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, హాలియా కానిస్టేబుల్ కొమ్ము రవి, రహిమాన్ సంయుక్తంగా అపార్టుమెంట్‌లోకి ప్రవేశించి ఆన్‌లైన్ ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహిస్తున్న బంటు రాజేష్, కోల సాయికుమార్, రాచబంతి సాయికుమార్, నోట్ల సత్యనారాయణ, శాఖమూరి ఉదయ్‌కుమార్, బంటు సంతోష్, గంధం నవీన్‌కుమార్, బంటు వంశీ, కొండవీటి రాజేష్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కేసును చాకచక్యంగా పరిష్కరించిన డిఎస్పీ వెంకటగిరి, సిబ్బందిని ఆమె అభినందించారు.

## కోదాడ పట్టణ సుందరీకరణకు కృషి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

కోదాడ పట్టణ సుందరీకరణకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం కోదాడ పురపాలక సంఘం పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డు, గుడిబండ రోడ్డు ఫ్లైఓవర్‌కు తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని తెలియజేసే విధంగా ఫ్లైఓవర్ గోడలపై వేయిస్తున్న పెయింటింగ్స్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్ర సంస్కృ సంప్రదాయాలతో చిత్రీకరిస్తున్న రంగు రంగుల పెయింటింగ్స్‌తో సుందరంగా ముస్తాబు చేశామని, వాటి మీద ఎలాంటి వాల్‌పోస్టర్లు, పెయింటింగ్ వేయకుండా చూసుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నిరసనకు అనుమతివ్వాలని వినతి


*పాలకవీడు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



ప్రొబేషన్ పీరియడ్ నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే తమను రెగ్యులరైజ్ చేయాలని, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా గుర్తించాలని, ప్రొబేషన్ పీరియడ్ నాలుగేళ్ల కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్న సందర్భంగా బుధవారం మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తహసీల్దార్, ఎస్ఐలకు సమ్మె నోటీస్, వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ తమ నిరవధిక నిరసన తెలపడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రొబేషన్ కాలం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా సీఎం కెసిఆర్ ట్రైనింగ్ కాలాన్ని ఒక సంవత్సరం పాటు పెంచుతూ జీవో 26 ద్వారా నాలుగు సంవత్సరాలకు పెంచడం జరిగిందన్నారు. ఈ నెల 11తో పెంచిన ప్రొబేషన్ పీరియడ్ కూడా పూర్తి అయిన సందర్భంగా తమ సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. తమను రెగ్యులరైజ్ చేసి నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే బొల్లం

*చిలుకూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త ;*



దేశంలో ఏక్కడా లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని బెతవోలు గ్రామంలో 3 కోట్ల 2లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన 60 డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలు ఆత్మగౌరవంతో జివించడానికి డబుల్ బెడ్ ంరూమ్ ఇండ్లు అని, అభివృద్ధి,ప్రజాసంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివన్నారు. ప్రభుత్వమే సోంతంగా ఇండ్లు నిర్మించి లబ్దిదారులకు అప్పగిస్తుందని,నిరు పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇడ్లు దక్కలన్నదే సిఎం కేసీఆర్ ఆలోచన అని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అనేక అవినితి,అక్రమాలకు పాల్పడారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వాని నిండు ఆశిర్వాదం ప్రజలు అందించాలని కొరారు. ముందుగా డిజే చప్పుళ్లు,బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిసాసీబి డైరెక్టర్ కొండా సైదయ్య,మాజీ ఎంపిపి బజ్జూరి వెకటరెడ్డి, సోసైటీ డైరెక్టర్లు, అల్సకాని జనార్ధన్, బాషం సైదులు, నాయకులు తాళ్లూరి శ్రీను, భట్టు శివాజీనాయక్, నలబోలు శ్రీనివాసరెడ్డి, గన్నా అశోక్, యగ్గడి రామారావు, తాళ్లూరి ప్రసాద్, తాహశీల్ధార్ రాజేశ్వరి తదితరులున్నారు.

# నిరసనకు అనుమతి ఇవ్వాలని ఎస్ఐకు వినతి

*మునగాల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



ప్రొబేషన్ పీరియడ్ నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే తమను రెగ్యులరైజ్ చేయాలని, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా గుర్తించాలని, ప్రొబేషన్ పీరియడ్ నాలుగేళ్ల కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్న సందర్భంగా బుధవారం మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎస్ఐ లోకేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ తమ నిరవధిక నిరసన తెలపడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రొబేషన్ కాలం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా సీఎం కెసిఆర్ ట్రైనింగ్ కాలాన్ని ఒక సంవత్సరం పాటు పెంచుతూ జీవో 26 ద్వారా నాలుగు సంవత్సరాలకు పెంచడం జరిగిందన్నారు. ఈ నెల 11తో పెంచిన ప్రొబేషన్ పీరియడ్ కూడా పూర్తి అయిన సందర్భంగా తమ సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. తమను రెగ్యులరైజ్ చేసి నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

*కోదాడ టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



మేడేలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్‌కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీం కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని అన్ని సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికులు కష్టపడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ సంస్థలను ఆదానీ, అంబానీలకు అప్పనంగా కట్టబెడుతూ కార్మికులను రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడేలో కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపించే విధంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి కొమ్ము గోపి, బిఆర్ఎస్‌కెవి నాయకులు నరసయ్య, పండ్ల వ్యాపారస్తుల సంఘం ఉపాధ్యక్షురాలు సలీమా, బషీర్, శేషు, కందుల శ్రీను, కుడుముల రాజు, రఫీ, ఖాజా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

*నడిగూడెం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



అకాల వర్షాలు, ఈదురుగాలులకు రైతులు తీవ్రంగా నష్టపోయినందున ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌కె మస్తాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాలకు, వరి, మొక్కజొన్న తదితర పంటలు దెబ్బతిన్నందున ఎకరానికి రూ. 40 వేలు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. మామిడి, నిమ్మ తోటల రైతులు కూడా నష్టపోయినందున వారికి కూడా పరిహారం చెల్లించాలన్నారు. మేడేను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బృందావనపురం సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు కొరట్ల శ్రీనివాస్, ఏనుగుల వీరాంజనేయులు, మస్తాన్, తిరపయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతానికి గేదె మృతి

*నడిగూడెం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో కుంభం శ్రీను అనే రైతుకు చెందిన గేదె బుధవారం విద్యుద్ఘాతానికి గురై మృతి చెందింది. ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు భాదితుడు తెలిపారు. గేదె విలువ రూ. 50 వేలు ఉంటుందని పేర్కొన్నాడు. ట్రాన్స్‌కో అధికారులకు సమాచారమిచ్చారు. విద్యుత్, పశువైద్యశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా చేశారు. నష్టపరిహారం మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని భాదితుడు శ్రీను కోరారు.

## జర్నలిస్టు నాగేంద్ర కుటుంబాన్ని పరామర్శించి ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు

*అనంతగిరి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



అనంతగిరి మండల టీయుడబ్ల్యుజెహెచ్ 143 యూనియన్ అధ్యక్షుడు నాగేంద్రబాబు సోదరుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం నిర్వహించిన ఆయన దశదిన కార్యక్రమంలో జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ పాల్గొని నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా అంజన్‌గౌడ్ మాట్లాడుతూ నాగేంద్రబాబు కుటుంబానికి ఎప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు పడిశాల రఘు, యూనియన్ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగవీటి శ్రీనివాసరావు, మాతంగి సురేష్, రాము, సత్యరాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*అనంతగిరి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

అకాల వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, వారి పంట నష్టాన్ని సంబంధిత అధికారులు సమీక్ష చేసి తెలుసుకుని రైతులను ఆదుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు చేతికొచ్చిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, అదే విధంగా తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరతో ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి నుండి ధాన్యం తరలింపు సులభతరం చేసి రైతులను ఆదుకోవాలని, ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ప్రభుత్వం ఐకెపి సెంటర్ నుండి కొనుగోలు చేసే నిబంధనలతో మూడు రోజుల నుండి కురిసిన వర్షాలతో పంటను ఆరబెట్టలేక తీవ్ర అవస్థలు పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతులకు న్యాయం చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఆత్మీయ సమ్మేళనాలు కాదు రైతులను ఆదుకోవాలి

నూతనకల్ 26 (ప్రభాతవార్త)

అధికార బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు ఫ్లెక్సీలను మాని ఆపదలో ఉన్న రైతుల సమస్యలను తీర్చి అకాల వర్షానికి నష్టపోయిన పంట వివరాలు సేకరించి వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని చాపలాగా పరుచుకుపోయిన వరి పొలాలను విపరీతంగా రాలిపోయిన మామిడి తోటలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి పంట నష్టపోయిన వివరాలను వ్యవసాయ శాఖచే సేకరించి వెంటనే వరి నష్టపోయిన రైతుకు ఎకరానికి



రూ.50 వేలు, మామిడికి లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బొద్దుపల్లి అంజయ్య, జటంగి గణేష్, సామ ఉపేందర్‌రెడ్డి, యాస సూరారెడ్డి, వీరమల్ల భాను, ఉప్పుల మురళి, మరికంటి అశోక్, కనకటి పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గీతా కార్మికుడు మృతి

నూతనకల్ 26 (ప్రభాతవార్త)

ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి జారిపడి గీత కారిక్మకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తాళ్ల సింగారంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన ఆలేటి భిక్షం సోమవారం దినసరి చర్యలలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారి కింద పడి తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ హాస్పటల్‌కు తరలించారు. చికిత్స జరుగుతున్న సమయంలో ఈరోజు ఉదయం మృతి చెందాడని తెలిపారు. మృతుని సోదరుని కుమారుడు భూపతి కాటమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపారు.

**మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జన గౌడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణ :**

ఇటీవల ప్రమాదవశాత్తు తాడిచెట్టు మీద నుండి పడి మృతి చెందిన ఆలేటి భిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతునికి ప్రగాఢ సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన గీతా కార్మికులకు ఎక్స్‌గ్రేసియా వెంటనే చెల్లించి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంతాపం తెలిపిన వారిలో గౌడ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్, జిల్లా నాయకులు తాడూరు సైదులుగౌడ్, చౌగాని శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు వులుసు లింగమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలి

తిరుమలగిరి 26 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో సిపిఐ గ్రామశాఖ సమావేశం కామ్రేడ్ ఎం.డి.ఎక్బాల్ ఇంట్లో కామ్రేడ్ నాగులగాని మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి మాట్లాడుతూ మే 1 నుండి 7వ తేది వరకు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను నిర్వహించాలని అందులో భాగంగానే మండలంలో ప్రతి గ్రామం వాడవాడలా ఎర్ర జెండాలు ఎగురవేసి మేడేను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తిరిపిరాల శ్రీకాంత్, ఎక్బాల్, ఎల్లంల సైదులు, నాగులగాని మల్లయ్య, అశోక్, కొమురయ్య, వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నూతనకల్ 26 (ప్రభాతవార్త)



ఇటీవల మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన పగిళ్ల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం ఎంపిటిసి గార్లల రజిత లింగరాజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 50 కేజీల బియ్యం ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గాద్దల అవిలయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఇరుగు అంజయ్య, వార్డు మెంబర్స్ శీలం నారాయణ, అనిల్, అబ్బాస్, సందీప్‌కుమార్, క్రిష్ణ, వెంకటయ్య, మధుసుదన్, సురేష్, సైదులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికల్ లిఫ్టు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి సాగర్, ఏప్రిల్ 26, (ప్రభాతవార్త):

నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమీపంలో నిర్మించే నెల్లికల్ లిఫ్టు పనులను ప్రజాప్రతినిధులతో కలిసి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్టు గత పాల కులు మాజీ శాసన సభ్యులు మొదటగా 5 వేల ఎకరాలు సాగునీరు అందించే విధంగా అది కారులు రూపొందించారు. నెల్లికల్ లిఫ్టును రీడిజన్ చేసి 25 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. గత పాలకులు గిరిజనులను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారే తప్ప గిరిజన సమస్యలను పరిష్కరించలేదన్నారు.



అత్యధిక కాలం మంత్రిగా పని చేసిన జానారెడ్డి చేయలేని పనిని కేసీఆర్ సహాయంతో నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సమానంగా నెల్లికల్ లిఫ్టుని తీర్చిదిద్దుతామన్నారు. గతంలో పనులు ప్రారంభించిన ప్రాజెక్టులోని నీరు చేరడంతో పనులు చేయడానికి వీలు కాలేదని, ప్రస్తుతం ఇప్పుడు రింగ్ బండ వేయించి పనులు ప్రారంభించామన్నారు. నెల్లికల్లు లిఫ్టు మోటారు పనులు, పైపులైన్లు యుద్ధ ప్రాతిపదికంగా రెండు ఒకేసారి పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, ఎంపీటీసీ సుజాత పాండు నాయక్, దేవుడు, జగ్గీ, భాను, రాథోడ్, స్వామినాయక్, కార్తీక్, హరికృష్ణ, పెద్దిరాజు, బషీర్, రమేష్‌నాయక్, మల్లికార్జున్, కాలేశ్వరావు, బాలనర్సింహా, శ్రీను, కృష్ణా, వెంకట్‌రెడ్డి, గోపి, రమేష్, శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## జైలాల్ సేవలు మరువలేనివి - ఎమ్మెల్యే భగత్



తిరుమలగిరి సాగర్, ఏప్రిల్ 26, (ప్రభాతవార్త):

మండలంలోని నాయకునితండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సపావత్ జైలాల్ సేవలు మరువలేనివని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నాయకునితండాకు చెందిన జైలాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఎమ్మెల్యే ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైలాల్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, సీనియర్ నాయకుడు మేరావత్ హతీరాం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుండాల రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు మేరావత్ శ్రీను, రతన్, హరి కృష్ణ, పెద్దిరాజు, కార్తీక్, మల్లికార్జున్, దేవుడునాయక్, రమేష్‌నాయక్, బషీర్, బిచ్చు కిచ్యా, స్వామి, కురునాగు, రాజా, తుల్లా, రవి, రమేష్, బిచ్చాలు, రాజేష్, నాగరాజు, హరి, రవి, రాంబాబు, సాయి ఉన్నారు.

## ఏఈఓ వెంకట్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

నాగారం 26 (ప్రభాతవార్త)

మండలంలో వివిధ గ్రామాలలో అకాల వర్షానికి వరి ధాన్యం దెబ్బ తినడంతో పంట నష్టం నమోదు విషయంలో స్థానిక ఏఈఓ వెంకట్‌రెడ్డి రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వర్ధమానుకోట గ్రామానికి చెందిన గ్రామ రైతులు బుధవారం స్థానిక తహసీల్దార్ హరిచంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ బాధ్యతలు మరిచి ఏకపక్షంగా వ్యవహరిస్తూ రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకొని పంట నష్టం నమోదును చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గుండు శ్రీను, మెట్టు సోమన్న, జక్కిరి నరేష్, మారపాక అంజయ్య, వంగూరి సోంమల్లు, వడ్డె వెంకన్న, పరుశరాములు, కడియం రమేష్, శ్రీరాములు, వడ్డె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగుతో పేద ప్రజల జీవితాల్లో వెలుగు

నూతనకల్ 26 (ప్రభాతవార్త)



కంటి వెలుగులతో పేద ప్రజల జీవితాల్లో వెలుగు వస్తుందని జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాచన పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుందేన అక్కమ్మ, ఉప సర్పంచ్ బోయిని మహేష్, వైద్యాధికారి కీసర అశితరెడ్డి, తారమ్మ, తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపిఓ శశికళ, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, పన్నాల సైదిరెడ్డి, కుందేన రాజు, బోరా మల్లయ్య, సత్తయ్య, రమేష్, యాకుబ్, చారి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగనివాడి టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి పాలకవర్గ మండలి ప్రమాణ స్వీకారం

చిలుకూరు, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త) ;

మండలంలోని బెతవోలు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి పాలకవర్గ మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. బెతవోలు గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఎంతో చారిత్రాత్మకమైనదని రామాలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేవాలయంలో పూజలు నిర్వహించి నూతన పాలక మండలిని సత్కరించి అభినందించారు. అధ్యక్షులుగా యగ్గడి శ్రీను, పాలకవర్గ సభ్యులు అద్దోజు శ్రీనివాస్, రామస్వామి, కోటిరెడ్డి, రాంబాబు, నాగేంద్రబాబు, అచ్చయ్యలు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చెశారు.

# వాడ వాడలా మేడే ఎర్ర జెండాను ఎగురవేయాలి

హుజూర్‌నగర్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ప్రపంచ కార్మికులంతా తమ హక్కులను ప్రాణత్యాగాలతో సాధించుకున్న మే 1వ తారీఖును హక్కుల దినంగా జరుపుకోవాలని ఐఎఫ్‌టియు హుజూర్‌నగర్ పట్టణ కమిటీ పిలుపు నిచ్చింది. దేశంలో కార్మిక వర్గాన్ని, ఆ వర్గం హక్కులను కాలరాచి వేస్తున్న ప్రభుత్వాలు రాజ్య మేలుతున్నాయి. పోరాడి సాధించుకున్న హక్కులను కార్మిక చట్టాల కుదింపు పేరుతో బరి తెగించి కార్మికులను నడిబజారులో నిల బెడుతున్నాయి. ప్రపంచ జనాభాలో మనదేశం అగ్రస్థానానికి చేరుకుంది. రెక్కలు కట్టుకొని విదేశాలకు కోట్లాది మంది వలసపోతున్న కార్మికులు మన దేశంలోనే అధికంగా ఉన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉపాధి కల్పించలేని, ఉన్న ఉపాధిని కూడా తొలిగించి




వేస్తున్న ప్రభుత్వాలు మనల్ని ఏలుతున్నాయి. విద్యార్థిని, విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించాల్సి నటువంటి ప్రభుత్వం లీకులు, పరీక్షల పేరుతో కాలయాపన చేస్తూ ఎన్నికల ముంగిట కుప్పిగంతులేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయకుండా విద్యార్థుల నోటిలో మట్టి కొడుతుంది. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి నూతన వనరులను సృష్టించాలని, నిరుద్యోగ యువ కులకు ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలని, ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు సీని యర్ నాయకులు మేకల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కార్మికులంతా విస్తృతంగా పాల్గొని హుజూర్‌నగర్ పట్టణంలోని వాడ వాడలా ఎర్ర జెండాలు ఎగురవేయాలని, వందలాది మంది కార్మికులు ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్, కార్యదర్శి పాతరబోయిన గురవయ్య, మన్నెం పెదనాగేశ్వరరావు, రాజు, పటేల్, ముఖేష్, వీరయ్య, చిన్న నాగేశ్వరరావు, ప్రభువు తదితరులు పాల్గొన్నారు.

## దోమల వల్లనే మలేరియా వ్యాధులు

మేళ్ళచెరువు ఏప్రిల్ 26 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో, మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ఆరోగ్యసిబ్బంది, ఆశ కార్యకర్తల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఆరోగ్య సదస్సులలో డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ మాట్లాడుతూ దోమల వల్లనే మలేరియా వ్యాధితోపాటు అనేక వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని, దోమలను నివారించేందుకు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పుర వీధులలో, మురికి కాలువలలో, ఇంటి పరిసరాలలో పరిశుభ్రతను పాటించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వ్యాధులు ప్రబలినపుడు స్థానిక వైద్య సిబ్బంది సహకారం పొందాలని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో, అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది ద్వారా, ఆశా కార్యకర్తల ద్వారా ఉచిత మందులు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో కృష్ణయ్య, రాజకుమార్‌తోపాటు ఆరోగ్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దామరచర్ల ఎంపిడివోగా ఎ.జానయ్య

దామరచర్ల ఏప్రిల్ 26 ప్రభాతవార్త



దామరచర్ల నూతన (ఎంపిడివో)గా మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అవిరెండ్ల జానయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపిడివోగా పనిచేసిన కృష్ణమూర్తి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో మునుగోడునుండి బదిలీపై జానయ్య బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎండివోను కార్యాలయ సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివృద్ధికోసం పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ మూర్తి, ఎంపివో మోసిన్ అలీ, బారాసా నాయకులు రవితేజ తదితరులున్నారు.

## రైతు ధాన్యాన్ని వెంటనే దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలి

దామరచర్ల ఏప్రిల్ 26 ప్రభాతవార్త



ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతు ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయడమే గాకుండా దిగుమతి అయ్యేలా చూడాలంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ మాట్లాడుతూ గోనె సంచుల కొరత, సకాలంలో లారీలు రావడం లేదనే సాకుతో ధాన్యం కొనుగోళ్ల మందకొడిగా సాగుతుండటంతో మరోవైపు వాతావరణ మార్పులతోఅకాల వర్షాల వలన చేతికి వచ్చిన పంట వాన నీటిపాలై రైతులకు అన్యాయం జరుగుతుందని, ఇలాంటి పరిస్థితులు మధ్య ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోళ్ల వేగవంతం చేయడంతోపాటు సకాలంలో దిగుమతి చేయాలంటూ పలు డిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని ఆర్‌ఐ సతీష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపానాయక్, భైరం దయానంద్, బాలసైదులు, ఎస్.కె.సుభానీ, లక్ష్మయ్య, వర్మ తదితరులున్నారు.

## తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

దేవరకొండ 26ఏప్రిల్,ప్రభాతవార్త :

బహుజన సమాజ్ పార్టీ తదేవరకొండ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ ఐబి బంగ్లా ఆవరణలో నియోజకవర్గ సమీక్షా సమావేశం దేవరకొండ అసెంబ్లీ అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు పాల్గొని మాట్లాడుతూ గురువారం హైదరాబాద్ సరూర్‌నగర్‌లో తెలంగాణ భరోసా సభకు జాతీయ అధ్యక్షురాలు మాయావతి విచ్చేస్తున్నారని ,సభను ప్రతి కార్యకర్త , ప్రతి ఒక్క లీడర్ సమన్వయంతో జన సమీకరణ చేసి సభకు తీసుకురావాలన్నారు. అనంతరం భారీఎత్తున యువకులు బిఎస్పీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తెలంగాణ భరోసా సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైటిపిఎస్‌లో దారుణ హత్య

**- గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో వలస కార్మికుడు బలి**

దామరచర్ల ఏప్రిల్ 26 ప్రభాతవార్త

మండలంలోని వీర్లపాలెం వద్ద నూతనంగా నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్‌ప్రాజెక్ట్ వద్ద బుధవారం దారుణం వెలుగు చూసింది. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు రఘునందన్‌రామ్(50)ను గుర్తు తెలియని వ్యక్తులు బండరాళ్లతో మోది దారుణంగా హత్య చేసినట్లు ఎస్‌ఐ రవికుమార్ తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోని బిస్మిల్లాపూర్ గ్రామానికి చెందిన రఘునందన్‌రామ్ కార్పెంటర్‌గా పని చేస్తూ ఉంటాడని, బుధవారం ఉదయం 11 గంటల సమయంలో వైటిపిఎస్ ప్రహరీ వద్ద మృతదేహం పడి



ఉందన్న సమాచారం మేరకు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తులు బండరాళ్లతో తలపై మోది చంపినట్లుగా ఉందన్నారు. సమాచారం అందుకున్న మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, రూరల్ సిఐ సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణచేపట్టారు. క్లూస్ టీంను రప్పించి త్వరలోనే నిందితులను పట్టుకుంటామని అన్నారు. సిఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సమ సమాజ స్థాపన సిపిఐ లక్ష్యం

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు**

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త




సమ సమాజ స్థాపన సిపిఐ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు అన్నారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న కారల్‌మార్క్స్ నినాదంతో పోరాడి ప్రాణాలర్పించుకున్న అమర వీరుల గుర్తుగా మేడే వేడుకలు జరుపుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపట్టడంలో సిపిఐ ముందు ఉంటుందన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసేది ఏఐటియుసినే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు ఎల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, గుండా రమేష్, జడ వెంకన్న, పశ్య వెంకటరెడ్డి, చెన్నగాని సైదులు, సోమగాని కృష్ణ, చక్రాల స్టాలిన్, ఎల్లావుల ఉమ, మామిడి వెంకయ్య పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవం, మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలి

మేళ్ళచెరువు ఏప్రిల్ 26 ప్రభాతవార్త




మండలంలోని ప్రియా సిమెంట్, సువర్ణ సిమెంట్ వివిధ సిమెంట్ పరిశ్రమలలో బుధవారం జరిగిన కార్మికుల సభలలో సిఐటియు జిల్లా కార్యవర్గసభ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం, మేడే ఉత్సవ కార్యక్రమాలు, ర్యాలీలు, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు వివిధ వృత్తులలో ఉన్న కార్మికులంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు నెలకు రూ.26 వేల చొప్పున కనీస వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేయాలని, ఉద్యోగభద్రతను కల్పించాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని దానికి అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కుటుంబాలకు కనీస న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశాలలో కార్మిక సంఘాల బాధ్యులు,పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## ఏకే పౌండేషన్ సేవలకి ప్రవాస భారతీయుల మద్దతు

తిరుమలగిరి సాగర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

ఏకే పౌండేషన్ సేవలకి ప్రవాస భారతీయులు మద్దతు తెలిపారు. బుధవారం అమెరికా దేశంలోని జార్జియాలో ఎన్‌ఏటీఏ (ఉత్తర అమెరికా తెలుగు సమితి) అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాటా ప్రెసిడెంట్ డాక్టర్ కొరసపాటి శ్రీధర్‌రెడ్డి, గ్రేటర్ అట్లాంటా తెలుగు అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ తంగిరాల సత్యనారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. గత 12 సంవత్సరాలుగు నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అక్షరమే ఆయుధం అనే నినాదంతో నిరుపేద విద్యార్థుల కోసం, నిరుద్యోగ యువత కోసం, దివ్యాంగుల, బలహీనవర్గాల కోసం నిరంతరం ఎన్నో స్ఫూర్తివంతమైన కార్యక్రమాలు అని పేర్కొన్నారు. తిరుమలగిరి సాగర్ పరిధిలోని చిల్కాపురం గ్రామానికి చెందిన ఏకే పౌండేషన్ ఛైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మేక గిరీష్‌రెడ్డి, సభ్యులు గుండెబోయిన శ్రీనయ్యాయాదవ్, జయచంద్రారెడ్డి, రామచింత, శశి మరిగంటి, తాళ్లపల్లి కిషన్, నిరంజన్, శ్రీధర్, కమల్, రఘు, సురేష్, సాయి, వెంకట్ తదితరులు ఉన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న పిఆర్‌టియు తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తామని అందు కోసం ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా ఫంక్షన్ హాల్‌లో జరిగిన పిఆర్‌టియు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంఘ భవనానికి అవసరమైన స్థలం ఇప్పించడానికి కూడా కృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వానికి అనుకూలంగా ఏర్పడిన ఏకైక సంఘం పిఆర్‌టియు అన్నారు. పిఆర్‌టియు బలోపేతానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పనిచేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం కెసిఆర్




సహకారంతో ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. విద్యా సంస్థలను బలోపేతం చేయడంతో పాటు పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన ఉచిత ఆంగ్ల విద్యను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సంతోషంగా ఉన్నారని, వారిని మున్ముందు కూడా మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయులంతా తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ, చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్‌టి తెలంగాణను అగ్రగామిగా నిలపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో సంఘంలో చేరడం గర్వ కారణమన్నారు. సమావేశం ప్రారంభమైన తరువాత సుంకరి భిక్షంగౌడ్‌ను పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి ఆయనతో ప్రమాణ సీ ్వకారం చేయించారు. ఈ కార్య క్రమంలో చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, శంకర్, భిక్షపతి, శరత్, భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్, కృష్ణ, బద్రీనాథ్, రవిశంకర్, అద్దంకి సునీల్ కుమార్, రామకృష్ణారెడ్డి, ధనలక్ష్మి, వసంత, కల్యాణి, వనజ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తిగా ఉద్యమాలకు సిద్ధం కావాలి

*మర్రిగూడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 1వ తేదీ నుండి 7 వరకు మేడే వారోత్సవాలను వాడవాడలా నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీ నారాయణ తెలిపారు. మర్రిగూడలో మేడే సన్నాహక సిఐటియు విస్తృత స్థాయి సమావేశం బుధవారం ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అధ్యక్షతన జరిగిన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కులమతాల కతీతంగా నిర్వహించుకునే ఏకైక పోరాట దినం మేడేను ఐక్యంగా ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర




మోదీ ప్రభుత్వం కార్మికులు కష్టపడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ సంస్థలను ఆదానీ, అంబానీలకు అప్పనంగా కట్టబెడుతూ కార్మికులను రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడేలో కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపించే విధంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, నాయకులు వరికుప్పల ముత్యాలు, నీలకంఠం రాములు, మోగుదాల వెంకటేశం, సైదాబేగం, కొట్టం యాదయ్య, ఒంపు ముత్తమ్మ, అయితపాక పద్మ, ఏపూరి ఎల్లయ్య, జెర్రిపోతుల ధనుంజయ, వైష్ణవి, కవిత, గిరి, విష్ణు, వెంకటమ్మ, నారోజు మణికంఠచారి, మరియమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో యాన్యువల్ డే వేడుకలు

*మర్రిగూడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య సెలబ్రేషన్స్‌ను బుధవారం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో 3 సంవత్సరాలకు చేరిన విద్యార్థులు పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకోవడంతో వారికి గ్రాడ్యుయేషన్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అసెస్‌మెంట్ కార్డులను అందించారు. ప్రైవేట్ పాఠశాలలోని నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి తరహాలో పూర్వ ప్రాథమిక విద్యను, పోషకాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉచితంగా అందిస్తున్నామని చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యశోద, అంగన్‌వాడీ టీచర్లు శారద, అరుణ, భారతమ్మ, చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్లు ఊడ్చి నిరసన తెలిపిన వీవోఏలు

*మర్రిగూడ, ఏప్రిల్ 26 పభాతవార్త*



సమస్యల పరిష్కరించాలని గత కొద్ది రోజులుగా రిలే నిరహార దీక్షలు చేపట్టిన ఐకెపి వీవోఏలు బుధవారం నిరసన కార్యక్రమాల్లో భాగంగా రోడ్లు ఊడ్చుతూ నిరసన తెలిపారు. పలువురు ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సెర్ప్ నుండి గుర్తింపు కార్డులు అందజేయాలని, సాధారణ, ఆరోగ్య భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు చంద్రకళ, కార్యదర్శి మంజుల, కోశాధికారి పద్మ, యాదిరెడ్డి, సిరియాళ, జ్యోతి, పాపాచారి, మానస, శాంతి, సుమలత, రమాదేవి, విజయ, శోభ, కరుణ, కల్పన, కవిత భాగ్యలక్ష్మి, యమున, వనజ, శోభ, శిరీష, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసితో ప్రమాణ స్వీకారం చేయించిన అదనపు కలెక్టర్

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

చందంపేట మండల జడ్పీటీసిగా ఎన్నికైన నేనావత్ బుజ్జితో బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా ప్రమాణ సీ ్వకారం చేయించారు. అనంతరం ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్, జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, అలుగుబెల్లి శోభారాణి, వంగూరి లక్ష్మయ్య, పార్వతి, డిప్యూటీ సీఈవో కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

జిల్లాలో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు రెండవ రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఇంటర్మీడియెట్ ఇంగ్లీష్ పరీక్షకు 9 పరీక్షా కేంద్రాల్లో 1809 మందికి గాను 1548 మంది హాజరు కాగా 261 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. అదే విధంగా పదవ తరగతి తెలుగు పరీక్షకు ఆరు సెంటర్లలో 1439 మందికి గాను 1228 మంది హాజరు కాగా 211 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని డైట్ పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా, డైట్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కేంద్రాలను డీఈవో భిక్షపతి, తొమ్మిది పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ సా ్వడ్ బృందాలు పరిశీలించాయి.

## పాఠశాల భవనానికి శంఖుస్థాపన చేసిన ఎంపిపి

*నాంపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామంలో మండల పరిషత్ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో కలెక్టర్ అనుమతితో భవనాన్ని తొలగించి మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా సుమారు రూ. 42 లక్షల నిధులతో బుధవారం ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బెక్కం రమేష్, సర్పంచ్ పాండు, ఎస్‌ఎంసి చైర్మన్ ఆవుల పారిజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, ఉపసర్పంచ్ ఆవుల వెంకటయ్య, అన్నెపాక ఈదయ్య, గోపు వెంకటయ్య, కార్యదర్శి జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి చేరిన సిపిఐ ప్రచార పాదయాత్ర

*నాంపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



పేద ప్రజలు సమస్యలు పరిష్కరించాలని, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్‌లో ప్రారంభమైన ప్రచార పాదయాత్ర బుధవారం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఆసరా పెన్షన్లు ఇవ్వాలని, నిరుపేద దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేయాలని కోరుతూ సమస్యల పరిష్కారానికి పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజాచారి, కె. శ్రీనివాస్, బచ్చునగోని గాలయ్య, గురిజా రామచంద్రం, బొలుగూరి నర్సింహ, తీర్పరి వెంకటేశ్వర్లు, భిక్షంరెడ్డి, దుబ్బాక భాస్కర్, బూడిద సురేష్, సుదరగోని రమేష్, మురళీకృష్ణ, ప్రేమ్‌కుమార్, కోరే సత్తయ్య, వట్టి గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా బోదుల లింగస్వామి

*చౌటుప్పల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



ఎమ్మార్పీ ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా లింగారెడ్డిగూడెంకు చెందిన బోదుల లింగస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, నల్ల చంద్ర స్వామిల సూచన మేరకు మండల శాఖ అధ్యక్షులు బోయ లింగస్వామి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శంకర్, బొడ్డు శ్రావణ్‌కుమార్, బోదుల స్వామి, రొడ్డ మధు తదితరులున్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

*నకిరేకల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:*

మంగళపల్లి మరియు తాటికల్లు ఐకేపి చీమలగడ్డలు పిఏసిఎస్ సెంటర్లను సందర్శించిన ఏఐకేఏస్ కౌన్సిల్ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ నిన్న అనుకోకుండా కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని మరియు కాంట అయినా బస్తాలు లారీలోకి లోడింగ్ చేయకపోవడం వలన అట్టి బస్తాలు వర్షానికి తడిసినవి వాటిని ఎలాంటి షరతులు లేకుండా తరుగులేకుండా మిల్లుకి తరలించాలి మరియు అకాల వర్షాల వల్ల రైతులు అనేక పంటలు నష్టపోయినారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వము వెంటనే ఎకరానికి రూ. 20వేలు నష్టపరిహారం ఇవ్వాలి ఆమె డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, టౌన్ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు మరియు మంగళపల్లి ఐకేపి సెంటర్‌ను రైతు సంఘం మండల కార్యదర్శి మర్రి వెంకటయ్య రైతు సంఘం మండల కమిటి సభ్యులు బచ్చుపల్లి లక్ష్మణ్‌రావు, శాఖా కార్యదర్శి



మర్రి బక్కయ్య మరియు తాటికల్లు ఐకేపి సందర్శించిన పార్టీ మండల కమిటి సభ్యులు ఆదిరాల మహిళా సంఘం నాయకురాలు చనబోయిన నాగమణ పైల లింగయ్య బహురోజ్ ఇందిరా పన్నాల శశికళ ఆదిరాల దుర్గారావు బండమీద ఎల్లయ్య,కందికంఇ ఎల్లయ్య, అంతటి వెంకటయ్య, దొరిపెల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసులు అందజేత

*నూతనకల్ 26 ప్రభాతవార్త*



ఈ నెల 28 నుండి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ కోసం జరిగే సమ్మెకు సహకరించాలని బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జమీరోద్దీన్‌కు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు ప్రొబేషన్ పీరియడ్ పూర్తయిన రెగ్యులర్ చేయకపోవడం శోచనీయమని అన్నారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28 నుండి జరిగే నిరసన ధర్నాకు సహకరించి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గంగరాజు, ఉమేష్, వెంకట్‌రెడ్డి, వెంకన్న, మధుసుదన్‌రెడ్డి, శ్రీనాథ్, వినోద, శృతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను అదుకుంటాం

**- ఎమ్మెల్యే నోముల భగత్**

*తిరుమలగిరి సాగర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:*



విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా 20 ఎకరాల గడ్డివాము దగ్ధమైన రైతులను అదుకుంటామని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని జాల్‌తండాలో ఇటీవల రెండు రోజుల క్రితం ఈదురు గాలులతో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరిగి జటావత్ మంగు బావోజీ, జటావత్ బోజా, జటావత్ పాప, జటావత్ దీప్లాకు చెందిన సుమారు 20 ఎకరాల రైతులగడ్డ వాములు (పశుగ్రాసం) దగ్ధం కావడంతో వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు నష్టపరిహారం అందేవిధంగా చూడాలని సంబంధిత అధికారులను అదేశించారు. అయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, గ్రామ సర్పంచ్ స్వామినాయక్, మార్కెట్ డైరెక్టర్ హరికృష్ణ, పెద్దిరాజు, మల్లిఖార్జున్, కార్తీక్, గ్రామ పార్టీ అధ్యక్షులు జవహార్‌లాల్ మండల యూత్ అధ్యక్షులు జటావత్ రమేష్‌నాయక్, పంతులు, హాతీరాం, లాలు, సేవా, బాల్యా, శ్రీను, ముని, ఖీమా, రామారావు, బాలకృష్ణ, మేగు, దేవుసింగ్, తావు తదితరులు ఉన్నారు.

## విఓఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం : ప్రియదర్శిని మేడి

*కేతేపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:*

గ్రామ సంఘాలలో పనిచేసే ఐకేపి విఓఏల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి అనానరు. బుధవారం కేతేపల్లి మండల కేంద్రంలో మండలప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ సంఘం విఓఏలు చేపడుగున్న సమ్మె బుధవారంతో 10వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు ఆమె మద్దతు తెలిపి మాట్లాడారు. కనీస వేతనం గుర్తింపు లేకుండా సేవలు అందిస్తున్న వివోఏలపై ప్రభుత్వం కక్ష్య సాధింపు సరికాదన్నారు. విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని అర్హత కలిగిన విఓఏలను సీసీలుగా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు.




ఈకార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, నియోజకవర్గ కార్యదర్శి చందుపట్ల శృతి, మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, విఓఏ మండల అధ్యక్షురాలు సుశీల, కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి రాణి, వాణి, సంధ్య, మట్టయ్య, శ్రీనివాసులు, రామసుశీల, భాగ్యలక్ష్మి, మంగమ్మ, సరిత, బిఎస్పి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 26 ప్రభాతవార్త*



మండలంలోని బాజకుంట గ్రామంలో ఇటీవలి అనారోగ్యంతో ఆకస్మిక మృతి చెందిన వర్కాల పరుష రాములు మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి కుటంబానికి అండగా బుధవారం బహుజన సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చెరుకు శాంతి కుమార్ చేతుల మీదుగా 50 కేజీల బియ్యం అందజేశారు. మరే అవసరం ఉన్నా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బెక్కంటి గణేష్, వంగాల లక్ష్మయ్య, మంద పరుషరాములు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించుకుందాం

**పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి**

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 26 ప్రభాతవార్త*



లక్ష ఎకరాలకు సాగునీరందించే బ్రాహ్మణ వెల్లెంల ఎత్తి పోతల ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసుకుని మే నెలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రియతమ నాయకులు కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకుందామని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం ప్రాజెక్టు పనులను ఆయన అధికారులతో కలిసి పనులను పరిశీలించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం భూసేకరణ మరియు పెండింగ్ బిల్లులు మంజూరైనందున పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రాజెక్టు పనులకు సహకారం అందించిన రైతులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నేడు కొంతమంది రైతుల సహకారాం రేపు వేలమంది రైతులకు జవనాధారం అవుతుందని ఆయన అన్నారు.

## సమ్మెబాట పట్టనున్న పంచాయితీ కార్యదర్శులు


*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 26 ప్రభాతవార్త*



తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ కార్యాచరణలో భాగంగా రాష్ట్ర కమిటి ఆదేశానుసాగరం జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఈ నెల 28 నుండి సమ్మెబాట పట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం మండల పంచాయితీ కార్యదర్శులు మండల నాయబ్ తహసిల్దార్ కొంగరి మురళిమోహన్‌కు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ , రాష్ట్ర ప్రభుత్వం తమ నియామకం సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల జూనియర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విఓఏల సమస్యలు పరిష్కరించాలి

*నకిరేకల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:*



నకిరేకల్ మండలం సెంటర్‌లో వివోఏ 10వరోజు నిరవదిక సమ్మె చేపట్టాము ఇట్టి దీక్షకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ద్యైద రవీందర్ పాల్గొని మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వివోఏసమస్యల పట్ల ప్రభుత్వం ఎందుకు మొండి వైఖరి చూపిస్తుందంటూ గ్రామం లెవల్లో ప్రతి మహిళా ఒక్క గ్రూప్‌గా ఏర్పాటు చేసి మహిళల యొక్కసమస్యలను ఆర్థం చేసుకొని వారికి ఆర్థికంగా బాగుపడెల బలోపేతం చేసే అట్టడుగు విఓఏలు ఎందుకు గుర్తుకు రావడం లేదు అని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి 26వేల వేతనం కల్పించాలి అని రవీందర్ ప్రసంగించారు. ఈ సమ్మెలో విఓఏలు జిల్లా లలిత, శైలజ, నవనీత, సంప్రదా, రాజేశ్వరి, తారకమ్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశాలలకు డాక్టర్ల కొరత

*మర్రిగూడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మర్రిగూడ మండల పశు వైద్యశాలలల్లో డాక్టర్ల కొరత ఏర్పడింది. కనీసం మూడు సంవత్సరాలకు పైగా డాక్టర్ల నియామకం జరగకపోవడంతో రైతులు, పశుపోషణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో శివన్నగూడ, మర్రిగూడ గ్రామాల్లో రెండు పశు వైద్యశాలలు ఉండగా కొండూరు గ్రామంలో పశు వైద్య ఉప కేంద్రం కలదు. మండలంలో 4283 పశువులు, 3082 గేదెలు, 21006 గొర్రెలు, 12497 మేకలు ఉన్నాయి. అత్యవసర సమయాల్లో అనారోగ్యం ఉన్నప్పుడు మండల కేంద్రంలో ఒక వైద్య సహాయకులు, ఒక అటెండర్ మాత్రమే అందుబాటులో ఉంటున్నారు. తీవ్రమైన జబ్బులు ఏర్పడిన సమయాల్లో ప్రభుత్వ వైద్యులు లేకపోవడంతో తమ పశు సంపదకు వైద్యం అందడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. తక్షణం స్పందించి పశు వైద్యులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను పలువురు పశు పెంపకందారులు కోరుతున్నారు.

## అవినీతికి పాల్పడిన వారిపై చర్యలేవి ...?

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతూ నిత్యం భక్తులతో కిటకిటలాడే చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల ద్వారా స్వామి వస్తున్న ఆదాయానికి గండి కొట్టి పక్కదారి మళ్లిస్తూ అవినీతికి పాదేది అనర్థం అన్న చందాన కొందరు వ్యక్తుల అవినీతిని స్వయంగా ఆలయ కార్యనిర్వహణాధికారి గుర్తించి నప్పటికీ వారిని ఇంతవరకు ఎందుకు సస్పెండ్ చేయలేదని, వారిపై ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ ప్రశ్నించారు. బుధవారం స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆలయానికి రావాలసిన




ఆదాయాన్ని దోచుకుంటున్న వారిని గుర్తించినా వారిపై ఎందుకు ఇంకా చర్యలు తీసుకోలేదని ఆయన అడిగారు. మూడుగుండ్ల దర్శన టిక్కెట్టు అవినీతిలో అధికారుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈఓ స్వయంగా ఉద్యోగి వద్ద నుండి నకిలీ టికెట్ బుక్స్ పట్టుకున్నా, సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోకుండా కేవలం స్థానచలనం చేయడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన అధికారి అగ్రకులం ఉద్యోగి రాజకీయ పలుకుబడి ఉండడం వల్లనే వెనకడుగు వేశారాని ఆయన ఆరోపించారు. ఇదే తరహా తపప్పుకు పాల్పడి నందుకు ఎస్సీ మహిళను సస్పెండ్ చేశారు కానీ ఇప్పు డెందుకు ఆలస్యం చేస్తున్నారని ఆయన అన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే తాము పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట పానుగంటి విజయ్ కుమార్, వరికుప్పల మధు, భరత్ కుమార్, వాడపల్లి నవీన్, మొటె లక్ష్మణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ప్రధాన న్యాయమూర్తి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)



నల్లగొండ జిల్లా కు ప్రిన్సిపాల్ జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన ఎం.నాగరాజు బుధవారం తెలంగాణ ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అధికారులు, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి గర్భాలయంలో అభిషేకార్చనలు నిర్వహించి స్వామి వారి మహామండపంలో వేదాశీర్వచనాలను , స్వామి వారి చిత్రపటాన్ని, శేషవస్త్రాలను, తీర్థ ప్రసాదాలను అంద జేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్, ఆలయ అధి కారులు ,సిబ్బంది, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలిపై దాడి

### కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఘటన

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)




జిల్లా పర్యటన నిమిత్తం నల్లగొండకు వచ్చిన జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలుపై బుధవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరైన జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలు సయ్యద్ షెహజాదిపై జరిగిన దాడి ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్పీ అపూర్వ రావులు కూడా హాజరైన ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం కోసం అమలు చేస్తున్న 15 సూత్రాల పథకాల సమీక్ష, మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ నిర్వహించారు. సమావేశం మధ్యలో కలెక్టర్, ఎస్పీలు ఇతర కార్యక్రమాల నేపథ్యంలో బయటకు వెళ్లారు. మైనార్టీల సమస్యలపై చర్చ సాగుతున్న సందర్భంగా ఎంఐఎం చెందిన రజియుద్దీన్ అనే వ్యక్తి సుదీర్ఘంగా మాట్లాడు తుండగా ఇతరులకు అవకాశం ఇవ్వాలని షెహజాది సూచించారు. ఈ సందర్భంగా తలెత్తిన వాగ్వివాదంతో ఆగ్రహించిన రజియుద్దీన్ ఒక్కసారిగా షెహజాదిపై దూసుకెళ్లి దాడికి యత్నించగా అడ్డుకు ఉన్న ఆమె పీఏ రాజేష్ కుమార్‌పై చేయిచేసుకున్నారు. ఆకస్మికంగా జరిగిన ఈ ఘటనతో అక్కడే ఉన్న పోలీస్ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి వివాదం మరింత పెద్దది కాకుండా నిలువరించారు.

### ఎస్పీకి ఫిర్యాదు:

కాగా తనపై దాడికి యత్నించి తన పీఏపై చేయి చేసుకున్న ఘటన పట్ల జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలు షెహజాది ఎస్పీ అపూర్వరావుకు ఫిర్యాదు చేశారు. తాను ముస్లిం మైనార్టీల సమస్యలను తెలుసుకునేందుకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మైనార్టీ సంక్షేమ పథకాలు వారికి అందుతునర్న తీరుతెన్నులను సమీక్షించేందుకు దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నట్లు తెలిపారు. కాశ్మీర్‌లో సైతం తాను ఎలాంటి ఇబ్బంది లేకుండా పర్యటించానని, చివరకు తన స్వంత రాష్ట్రంలో, నల్లగొండ కలెక్టరేట్‌లో అధికారక సమావేశంలో పోలీసులు, అధికారుల సమక్షంలో దాడి జరగడం విచారకరమన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న తనపై దాడికి ప్రయత్నించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ముస్లింల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లకుండా కొందరు దాడులకు ప్రయత్ని స్తున్నారన్నారు. జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలైన తనపైనే ఇలా దాడికి పాల్పడితే సామాన్య జనంపై వారు ఎంతటి అరాచకాలకు పాల్పడుతున్నారో ఆలోచించాల్సి ఉందన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై చట పరమైన చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆమె కోరారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

చిట్యాల రూరల్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత చేకూరు తుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ అన్నారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలోని ఈదమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు పారిజాత నర్సింహగౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ దంపతులు భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాతి మంజుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు కాటం సత్తయ్య, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, నాతి గోపాల్, బొడ్డుపల్లి శ్రీను, అంతల శ్రవణ్, గోలి మహేష్, ఆరూరి నర్సింహ, ఆరూరి శ్రీను, ఆరూరి భిక్షపతి, ఎల్లముల లక్ష్మయ్య, ఎల్లముల బసవయ్య, బైకాని స్వామి, మేడి రాములు తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమ్ము... అకాల వర్ష భీభత్సం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)



ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలపై వరుణుడి అకాల ప్రతాపంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మంగళవారం రాత్రి చిట్యాల మండలంలో కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులతో రైతులకు తీరని నష్టాన్ని కలిగించింది. మండలంలోని చిన్నకాపర్తి, వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు విక్రయించేందుకు తీసుకువచ్చి ఆరబెట్టిన ధాన్యం అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో నీరు వచ్చి చేరడంతో ధాన్యం పూర్తిగా తడిచి నీటి పాలైంది. దీంతో రైతులు కన్నీటి పర్యంతం అయ్యారు. వెలిమినేడు కొనుగోలు కేంద్రం నీటితో నిండిపోవడంతో జేసీబీ సహాయంతో కాలువ తీసి నీటిని బయటకు పంపించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించకపోవడంతోనే ఇలాంటి పరిస్థితి నెలకొందని రైతులు ఆరోప స్తున్నారు. గాలివాన భీభత్సానికి పలు గ్రామాల్లో చెట్లు విరిగి పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

## పీఏసీఎస్‌లో కూలిన ఎగుమతి లోడు, తృటిలో పెను ప్రమాదం

### ఐదుగురు హమాలీలకు తీవ్ర గాయాలు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 26, (ప్రభాతవార్త):



పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని ఎగుమతి చేస్తుండగా అకస్మాత్తుగా లోడు కూలి పెను ప్రమాదం తప్పి ఐదుగురు హమాలీలకు తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన సంఘటన మండల పరిధిలోని అనంతారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కొనుగోలు కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, రైతులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో ఇటీవల పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా రైతులు తరలించిన ధాన్యాన్ని కాంటాలు వేసి హమాలీలు లారీల ద్వారా మిల్లులకు తరలించేందుకు ఎగుమతి లోడు చెయ్యడం కోసం లారీలో బస్తాల లైన్ నెట్ వేసి మరో లైన్ బస్తాలు వేస్తుండగా లోడు వేసిన నెట్ బస్తాలు అనుకోకుండా కూలిపోవడంతో లోడు వేస్తున్న హమాలీ ఐన మేస్త్రీ బింపంగు వెంకన్న, ఉప్పరి వెంకన్న, తాళ్ళఖమ్మంపల్లి సైదులు, మామిడి వెంకన్న, నగేష్‌లపై కూలిన బస్తాలు పడిపోవడంతో కాలు విరిగి, నడుములపై పడి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో గాయలైన హమాలీలను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు సీఈఓ ఆలాకుంట్ల సైదులు తెలిపారు. హమాలీలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని సీపీఎం నేతల వినతి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)



మండలంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ సీపీఎం పార్టీ వెలిమినేడు గ్రామశాఖ అధ్వర్యంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. రైతులకు నష్టం లేకుండా చూడాలన్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు నెల్లికంటి నర్సింహ, ఆరూరి శంభయ్య, గ్రామ కార్యదర్శి పంది నరేష్, సింగిల్‌విండో డైరెక్టర్ గడ్డం సత్తిరెడ్డి, మామిడి రాములు, బొంగు నరసింహస్వామి, బొంతల నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి అతలా కుతలం

**వలిగొండ, ప్రభాతవార్త :**

మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ఈదురుగాలులకు ప్రజలు బెంబేలెత్తిపోయారు. రైతులను అకాల వర్షం నిండా ముంచింది. ఆరుగాలం కష్టపడి నోటి కాడికి వచ్చిన పంటను అకాల వర్షం మింగేసింది. రైతులు ఏమి చేయాలో తెలియక తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మంగళవారం రాత్రి బలమైన ఈదురుగాలులు, వడగళ్ళ భీభత్సం సృష్టించి మండల వాసులను భయాందోళనకు గురిచేసింది. సుమారు 3 నుండి 4 గంటల పాటు ఉరుములు, మెరుపులతో పాటు ఈదుగాలులతో భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి వందలాది ఎకరాల వరిచేన్లు నేలరాలి చేతి కంది వచ్చిన పంటలు బుగ్గిపాలయ్యాయి. ధాన్యం నేలరాలడంతో పాటు పంటలు నేల కొరగడంతో ఆరుగాలం కష్టించి, అప్పులు చేసి వరి పంటలను పెట్టుబడులు పెట్టి పండించిన రైతన్న నిండా మునిగాడు. మరోవైపు కోసి కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్య భారీ వర్షానికి వరదల్లో కొట్టుకుపోయింది. మండల కేంద్రంలోని కురిసిన వర్షానికి మార్కెట్ యార్డ్‌లో నిల్వ ఉంచిన ధాన్యం నీటిలో కొట్టుకుపోయింది. తడిసిన ధాన్యాన్ని నీటిలోంచి తోడి రైతులు ఎండబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున



వర్షపు నీరు చేరింది. ఈ వర్ష భీభత్సానికి విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడడంతో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అకాల వర్షానికి నష్టపోతున్న రైతులను ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి తమను ఆదుకోవాలని, అదేవిధంగా నీట మునిగి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు, ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వం అధికారులు మొద్దునిద్ర వీడాలి

**అడ్డగూడూరు ప్రభాతవార్త :**

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం, అధికారులు మొద్దునిద్ర వీడాలని, వారి వైఫల్యంతోనే నేడు రైతులు తీవ్రంగా నష్టపోయారని తుంగుతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ అన్నెపర్తి జ్ఞానసుందర్ ఆరోపించారు. ఆయన బుధవారం లక్ష్మీదేవీకాల్వ, ధర్మారం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం రాసులను పరిశీలించి రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ .. తమ ధాన్యం పోసం నెలరోజులు నేటికి లక్ష్మీదేవీకాల్వ గ్రామంలో పీఏసీఎస్ వారు సెంటర్ ప్రారంభించలేదని, గౌడ కులస్తులు వారి దొడ్ల స్థలంలో కాటమయ్య గుడి కట్టకోని ఈ సంవత్సరం పండుగ నిర్ణయించుకున్నారని, వారి స్థలం హద్దు ఓవైపు కడీలు నాటారని, అయితే అట్టి స్థలం పీఏసీఎస్ వారికి ప్రభుత్వం కేటాయించిందని, కడీలు తొలగిస్తేనే సెంటర్ ఓసెన్ చేస్తామని చైర్మన్ సెంటర్ ప్రారంభిస్తలేరని రైతులు వివరించారన్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వడ్లు తడిసి ముద్దాయ్యాయని మొలకలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ గౌడ కులస్తుల దొడ్లు, ఎస్సీలకు చెందిన దొడ్లు ఎలా బ్యాంకుకు చేయిస్తారు మాకు పట్టాలు ఉన్నాయి పైగా మాపైనా కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ పార్టీకి వారిని కేసులు పెట్టి వేధిస్తున్నారని తమకు న్యాయం చేయాలని గౌడకులస్తులు రైతులు కోరారు. మేము ధాన్యం సెంటర్‌కు నిర్వహణకు వ్యతిరేకం కాదని, అట్టి స్థలం అక్కడ ఉన్న దేవాలయానికే చెందాలని, ఇంకా అక్కడ చుట్టు పక్కన ఉన్న వారు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జ్ఞానసుందర్ మాట్లాడుతూ .. ఇప్పటికే వడగండ్ల వానతో రైతులు నష్టపోయి దిగుబడి తగ్గి చేతికొచ్చిన పంట వర్షాలకు తడిసి



పాడైందని, కొనుగోలులో ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే కొనుగోళ్ళు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. తదనంతరం తహసిల్దార్‌కార్యాలయం ముందు సర్పంచ్‌తో కలిసి ధర్నా చేసి లక్ష్మీదేవీకాల్వ సెంటర్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ రశరథకు వినతిపత్రం అందజేశారు. పోలీసు స్టేషన్‌లో కేసులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం దొడ్లు జాగా మాది అని కంప వేసుకున్న 14 మందిని పోలీసులు, తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు సమాచారం. ఏది ఏమైనా ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 429లో సుమారు 300ల ఎకరాలు రైతులు తీవ్రంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగోని అంజయ్యగౌడ్, ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, సీనియర్ నాయకులు వల్లంభట్ల రవిందర్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**డిండి,ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



డిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల, మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో ఈ 23మంది సభ్యులతో ఈగ్రూప్ ఏర్పడటం జరిగింది. అందులో భాగంగా బుధవారం నారిమల్ల ఈశ్వరమ్మ మరణించటంతో రూ.10వేలను వారి కుమారులకు ఆర్థిక సహాయంగా అందించారు. ఈకార్యక్రమంలో సభ్యులు పున్న దినేష్, బాదావోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, ఏలకుర్తి రమేష్, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, కొట్ర మధు, పున్న లక్ష్మణ్ , గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యుమ్, నూనె జనార్ధన్, కొంపల్లి వేణు, గోపాల్, పులిజాల రమేష్ ,పుట్టాబత్తిని వెంకటేష్, దుబ్బ రవి , పొలం శ్రీను, విఆర్ఎ గౌస్, యం.డి.మెడికల్ గుర్రం శేఖర్, మునగపాటి శ్రీను, బల్మూరి సైదులు, సాక్షి, అవుట మల్లేశ్, కాసుల ద్రోణాచారి పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి బాలుడు మృతి

**మిర్యాలగూడ క్రైమ్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలం లోని తక్కెల్లపాడు గ్రామం లో బుధవారం ఈతకు వెళ్లి బాలుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు పరిశీలిస్తే కొండా గౌతమ్ (10) అనే బాలుడు 4వ తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవులు కావడంతో గ్రామ సమీపంలో ఉన్న పాలేరు వాగులో తన అక్కలతో కలిసి ఈతకు వెళ్ళాడు. ఈత రాకపోవడంతో ప్రమాద వశత్తు నీటిలో మునిగి మరణించాడు. కొడుకు మృతితో తల్లిద ండ్రులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.



## అకాల వర్షానికి చింతిస్తున్న రైతన్నలు

**బొమ్మలరామారం ప్రభాతవార్త:**



అకార వర్షానికి రైతన్నలు పండించిన పంట చిన్నబిన్నమైంది. గంపెడి ఆశతో వేల రూపాయలు వెచ్చించి పంటను సాగు చేస్తే మంగళవారం కురిసిన అకాల వర్షానికి పంట చిన్నాభిన్నమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన పంట అకాల వర్షానికి వడ్లు రాలిపోవడంతో మండలంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొందరు వరిని కోసి ధాన్యం కొనుగోలు కేంద్రానికి పంపించడానికి తన వాకిట్లో ఆరబెట్టుకున్న ఈ అకాల వర్షం వల్ల ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన ధాన్యాన్ని అంచనావేసి తగు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, లేకుంటే రైతుల పరిస్థితి ఆచార్య గోచరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఆదుకొని తమ చిత్తశుద్ధి చాటుకోవాలని విశ్వపక్ష పార్టీ డిమాండ్ చేస్తున్నాయి.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**డిండి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



డిండి మండలంలోని ప్రతాప్ నగర్ గ్రామములో అకాల వర్షానికి నష్టపోయిన రైతుల పొలాలను బుధవారం గ్రామ సర్పంచ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్, మండల వ్యవసాయశాఖ సహాయ అధికారి వనజతో కలిసి సందర్శించి, నష్టపోయిన రైతులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ వడగండ్ల వాన వల్ల రైతులకు పంట నష్టం జరిగి గుండెలు బాదుకుంటూన్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతులను వెంటనే వారిని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**కట్టంగూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలిమసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కట్టంగూర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గోలి మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ నిన్న మొన్న కురిసినటువంటి వర్షాలకి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ఐకెపి సెంటర్‌కి తరలించగా ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థ, గన్ని బ్యాగుల, వ్యవస్థ తార్పాన్లు ఊసే లేకపోవడంవల్ల రైతులు తీవ్ర ఇబ్బందుల గురి అవుతున్న నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించే ఈ రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకొని, త్వర త్వరగా వడ్లు కాంట వేసి కాంటాయన బస్తాలను ఐకేపి సెంటర్ నుంచి తరలించే ఏర్పాట్లు త్వరగా చేయాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ కట్టంగూర్ మండల అధ్యక్షులు నూకల సుధాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు పాదూరి. వెంకటరెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పసుల సైదులు, బీజేపీ జిల్లా నాయకులు ముడుసు బిక్షమయ్య, బొడ్డుపల్లి ఆంజనేయులు, తరాల రమేష్, రైతులు మల్లేష్, శ్రీనివాస్, నర్సింహా, హనుమంతు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలి

## -నష్టపోయిన రైతులను ఆదుకోవాలని .. సీపీయం

వలిగొండ, (ప్రభాతవార్త) :

అకాల వర్షం కారణంగా వ్యవసాయ మార్కెట్‌లలో తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద వెంటనే కొనుగోలు చేయాలని, వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపీయం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, రైతు సంఘం మండల నాయకులు కళ్లెం సుదర్శన్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. పులిగిల్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీయం ఆధ్వర్యంలో సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ .. రైతాంగం మార్కెట్‌లలో ధాన్యం పోసి 20 రోజులు అవుతున్నప్పటికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో పాటు, టార్పాన్‌లు సక్రమంగా రైతాంగానికి అందుబాటులో ఉంచకపోవడంతో ధాన్యం తడిసిపోయిందన్నారు. దీనితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, ఆర్థికంగా నష్టపోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని వెంటనే ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు మిల్లర్ల ఒత్తిడికి లోనుకాకుండా మొత్తం ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని, బీ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని ఆలోచనలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రారంభం చేసిన ధాన్యం



కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ళు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు బుగ్గ చంద్రమౌళి, సహాయ కార్యదర్శి మారబోయిన నర్సింహ, నాయకులు దొడ్డి భిక్షపతి, వేముల అమరేందర్, వడ్డేమాని మధు, కొమ్మిడి సత్తిరెడ్డి, వరికుప్పల శంకరయ్య, కొమ్మిడి రఘునాథ్‌రెడ్డి, బొడ్డు నర్సింహ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి

## -ఎం.డీ ఇస్మాయిల్ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి

భువనగిరి, (ప్రభాతవార్త) :

దేశవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నివారించుటకు, న్యాయవాదుల రక్షణ చట్టం పార్లమెంట్ ద్వారా తెచ్చి అమలు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) జిల్లా కార్యదర్శి ఎం.డీ.ఇస్మాయిల్, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ కార్యక్రమం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలూ జిల్లా కార్యదర్శి ఎం.డీ.ఇస్మాయిల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్యలు మాట్లాడుతూ .. రాష్ట్రంలో, దేశంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని వారు ఆరోపించారు. న్యాయవాదుల ప్రధాన సమస్యలైన, 2019 నుండి న్యాయవాద వృత్తిలో వచ్చిన న్యాయవాదులందరికి హెల్త్‌కార్డులు జారీ చేయాలని, హెల్త్‌కార్డుల భీమా పరిమితిని రెండు లక్షల నుండి ఐదు లక్షలకు పెంచాలని, మహిళా న్యాయవాదులకు వెలర్నటీ కవరేజ్ చేయాలని, న్యాయవాదుల తల్లిదండ్రులకు కూడా హెల్త్ కార్డులలో అమలు చేయాలని, రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని ప్రధాన ఆసుపత్రులలో నెట్‌వర్క్ లిస్టులు




చేర్చాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే కార్యక్రమంలో అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పులిమామిడి బాలకృష్ణారెడ్డి, సింగనబోయిన నర్సింహాయాదవ్, గజ్జెల రవీందర్‌రెడ్డి, ఆకుల ఆంజనేయులు, చందుపట్ల రజిని, వారాల నర్సిరెడ్డి, శారద హమీద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

## -సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సింహా

భువనగిరి, (ప్రభాతవార్త) :

మే 1 నుండి 7వ తేదీ వరకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) ఉత్సవాలను గ్రామగ్రామాన నిర్వహించాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా కోరారు. సుందరయ్యభవన్ భువనగిరిలో సీపీయం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా నర్సింహా పాల్గొని మాట్లాడారు. ఆనాడు 8 గంటల పనిదినం కోసం, కార్మిక చట్టాలు, హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి ప్రాణత్యాగాలు చేసే ఆ హక్కులను సాధించుకుంటే నేడు కేంద్రంలో పరిపాలన చేస్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ, కార్మిక చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్‌లు తెచ్చిందని విమర్శించారు. బడా పెట్టుబడిదారులకు, బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని ఆరోపించారు. మరో పక్క ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తూ అమ్ముతున్న పరిస్థితి ఉన్నదని, ప్రజల పైన అనేక రకాలైన భారాలు మోపుతూ నిత్యావసర ధరలు పెంచుతూ ప్రజలు జీవితాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను, విధులను కాలరాసి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడానికి మతోన్మాద బిజెపి ప్రభుత్వ ప్రయత్నతం చేస్తున్నదని, ఈ



విధానాలకు వ్యతిరేకంగా మేడే సందర్భంగా ఒకటి నుండి ఏడు వరకు గ్రామ గ్రామాన వాడవాడలా కార్మిక కర్షక ఐక్యతతో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ మేడే ఉత్సవాలను నిర్వహించాలని, ఈ ఉత్సవాలలో అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీయం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య, ఎల్లంల వెంకటేష్, అబ్బుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వలిగొండ, (ప్రభాతవార్త) :




మే 1వ తేదీన నిర్వహించనున్న మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డీ.ఇమ్రాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 137వ మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అమెరియా దేశంలో చికాగో నగరంలో 1886లో కార్మికులకు 12 గంటల పనిభారాన్ని తగ్గించి 8 గంటల పని దినం అమలు కోసం వారు చేసిన వీరోచిత పోరాటమే మేడే అని అన్నారు. మే 1వ తేదీన మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బలికే మొగులయ్య, ఆదిమూలం రమేష్, కనకబోయిన ఆంజనేయులు, సుద్దాల సాయికుమార్, జక్కుల వెంకటేష్, సుదగాని మచ్చగిరి, సాయిలు, బీ.లచ్చయ్య, శివకుమార్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న నిరుద్యోగ యువతీ, యువకులకు ఇంటర్వ్యూలు

భువనగిరి, (ప్రభాతవార్త) :

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించుటకై ఈ నెల 28న ఉదయం 11 గంటలకు కార్యాలయంలోని ఉపాధి కల్పన కార్యాలయం రోడ్ నెంబర్ 8 మొదటి అంతస్తులు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఉపాధి కల్పన అధికారి సాహితీ తెలిపారు. అపోలో హోమ్ కేర్ హైద్రాబాద్ వారు 50 పోస్టులకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడెటాతో పాటు విద్యార్హతల సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు.

# బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిని పరామర్శించిన ప్రభుత్వ విప్ సునీత

భువనగిరి, (ప్రభాతవార్త) :

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి గుండె ఆపరేషన్ జరిగి హైద్రాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి బుధవారం ఆయన స్వగ్రామానికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శం

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):



యాదగిరిగుట్ట మండలం మహబూబ్‌పేట గ్రామంలో బుధవారం నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కంటివెలుగు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ.. కంటి వెలుగు పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకం దేశంలోకే ఎక్కడ ఏ రాష్ట్రంలో కూడా లేదని, ఈ కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఆ ఘనత కేసీఆర్‌కే మాత్రమే దక్కుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, స్థానిక సర్పంచ్ ఆరె స్వరూప మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రభాకర్, పిఏసిఎస్ డైరెక్టర్లు ఆర్య రమేష్ గౌడ్, గడ్డమీద శ్రీనివాస్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని గ్రేడ్ ఏ గా పరిగణించి కొనుగోలు చెయ్యాలి

మోత్కూరు ప్రభాతవార్త:

ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలతో మార్కెట్లలో, ఐకేపీ కేంద్రాలలో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, తడిసిన ధాన్యాన్ని కూడా గ్రేడ్ ఏగా పరిగణించి, యుద్ధ ప్రాతిపాదికన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలోని ఐకేపీ కేంద్రంలోని తడిసిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సకాలంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో దాదాపు 20 రోజులుగా ధాన్యాన్ని మార్కెట్‌లలో, ఐకేపీ కేంద్రాలలో ఆరబెట్టి కొనుగోళ్ల ఎదురు చూస్తున్నారని, రైతులకు అందించవలసిన టార్పర్లు కూడా ఇవ్వకపోవడం, కొనుగోళ్ల ఆలస్యం కావడంతో, అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారను. గన్నిబ్యాగిలు, రవాణా కొరత రాకుండా, తరుగు లేకుండా తడిసిన ధాన్యాన్ని కూడ ప్రభుత్వమే బాధ్యత వహించి, గ్రేడ్ ఏగా పరిగణించి, యుద్ధ ప్రాతిపాదికన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముషిపట్ల ఉపసర్పంచ్



కేమిడి మల్లేశం, రైతులు కొనతం సుదర్శన్‌రెడ్డి, బీమిడి వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ముత్యం రెడ్డి, సూరం మల్లారెడ్డి, పైల్ల రామ్‌రెడ్డి, నేర్లకంటి సత్తయ్య, కేమైడీ సైదులు, గనగాని నర్సింహా, కేమిడి ముత్యాలు, బీరయ్య, నరేందర్‌రెడ్డి, మిర్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి, ప్రభాతవార్త :

వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కోరారు. బుధవారం తుర్కపల్లి మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో దత్తాయిపల్లి, వెంకటాపూర్, ఇబ్రహీంపూర్, మాదాపూర్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో పెద్దతండ, పల్లెపహాడ్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... నాణ్యమైన వడ్లను రైతులు అమ్మి మంచి ధరను పొందవచ్చునని తెలిపారు. వడ్లు అమ్మిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాలలో డబ్బులు పడతాయని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని, రైతులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీలనాయర్, జడ్పీవైఎస్ చైర్మన్ ధనావత్ బిక్క నాయక్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి, నరసింహారెడ్డి, బీఆర్ఎస్‌మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ, హనుమంతరెడ్డి, గిద్దె కరుణాకర్, మోహన్‌బాబు, సర్పంచ్‌లు వెన్నుకుచ్చి రామ్మోహన్‌శర్మ,



నాగారం మహేందర్, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, సోకుల మోహన్‌రెడ్డి, బాబు నాయక్, యాట పోచమని పెంటయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొండ్రముత్యాలు, కో.ఆప్షన్ రహమత్, ఉపసర్పంచ్ సీతరాజు, ఏవో దుర్గేశ్వరి, ఏపీఎం యాదగిరి, పీఏసీఎస్ డైరెక్టర్‌లు, ఏఈవోలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

గుండాల, ప్రభాతవార్త :



అకాల వర్షాలకు తడిసి రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీయం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు, పోతరబోయని సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ చేశారు. బుధవారం గుండాల మండలం రాస్తారోకొ నిర్వహించిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ .. వరుసగా ప్రతిఏటా గుండాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నెల రోజులు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల బస్తాలు, కాటాలు, వాహనాలు సకాలంలో అందక మిల్లర్లు దిగుమతి చేసుకోకపోవడంతో పాటు ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో రెండు నెలల పాటు ఆలస్యంగా పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం తడిసి మొలకెత్తడానికి పాలకవర్గాలే బాధ్యత వహించి ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో చేస్తున్న ప్రదేశం వద్దకు మండల తహసిల్దార్ జ్యోతి చేరుకుని రైతుల ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి రాస్తారోకో విరమింపచేశారు. అనంతరం తడిసిన ధాన్యపు రాశులను పరిశీలించారు. స్థానిక పోలీసులు రాస్తారోకో వద్దకు చేరుకుని బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తి సత్తయ్య, మాదరబోయిన యాదయ్య, లింగయ్య, మల్లేష్, భాస్కర్, సతీష్, మద్దెపురం శేఖర్, సోమయ్య, లక్ష్మీ యాదమ్మ, మరికొందరు రైతులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మార్కెట్‌లోకి రైతులు తెచ్చిన ధాన్యం గత 15 రోజుల క్రింది నుండి కొనుగోళ్ళు జరుపకపోవడం వలన రాత్రి కురిసిన భారీ వర్షానికి తడిసి కొట్టుకుపోయిందని, సకాలంలో టార్పలిన్‌లు రైతులకు అందజేయకపోవుట వలన ధాన్యం తడిసి ముద్దయ్యిందని అఖిలపక్ష నాయకులు అవిశెట్టి అవినిమల్లు, బయ్యని రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రభుత్వ అసమర్ధత వలన గత నాలుగు రోజుల కింద ఆర్భాటంగా ధాన్యం కొనుగోళ్ళుకు కొబ్బరికాయతో ప్రారంభించి నేటి వరుక సక్రమ రీతిలో కొనుగోలు చేయకపోవడం వలన రైతులకు ఎనలేని నష్టం వాటిల్లిందని, ఆ నష్టాన్ని ప్రభుత్వమే భరించి మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని, బయట కళ్ళాల మీద ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోళ్ళు చేయాలని డిమాండ్ చేశారు. గత 75 రోజుల నుండి మార్కెట్‌లో సోన ధాన్యం మొలకలతో ధర్శనమిస్తున్నాయని, రైతులు మొలకలున్న వడ్లను విలేకర్లు చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, జంగ నాగయ్య, ఎం. నర్సయ్య, నల్లమదారు, బీసు అయోధ్య, బుర్ర వెంకటమ్మ, కూర్మె పక్కీరు, బత్తుల యాదగిరి, ఎస్.మనోహర్, ఉయ్యాల అంజయ్య, నల్ల లక్ష్మీ, కే.ప్రకాష్, బీ.రవి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో భారీ చేరికలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ఆలేరు మండల సారాజుపేట గ్రామం నుంచి గౌడ సంఘం కాంగ్రెస్ నాయకులు 200 మంది డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు చేశారు. యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసం గొంగిడి నిలయంలో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకర్గం ఆలేరు మండలం సారాజుపేట గ్రామం నుండి గౌడ్ సంఘం కాంగ్రెస్ నాయకులు జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దూడల లక్ష్మణ్ గౌడ్ కాంగ్రెస్ గౌడ సంఘం అధ్యక్షుడు మొరిగాడి భూచక్రం కాంగ్రెస్ సీనియర్ నాయకులుతోపాటు 200 మంది బిఆర్ఎస్ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ రచ్చ రామ్ నర్సయ్య, నేతజి వైస్ ఎంపీపీ రవి, స్థానిక సర్పంచ్ బండ పద్మ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండ మహేందర్, ఇతర నాయకులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఆవు మృతి


తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో పిడుగుపాటుకు ఆవు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం తండాకు చెందిన ధిరావత్ గంగయ్య ఎప్పటి లాగానే బావి వద్ద ఆవులను కట్టేసి సాయంత్రం ఇంటికి చేరుకున్నారు. బుధవారం ఉదయం బావి విద్దకు వెళ్ళి చూసేసరికి పిడుగుపాటుకు ఆవు మృతిచెందినట్లు తెలిపారు. ఆర్ధికంగా నష్టపోయాడని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ రమావత్ మంజుల మహేందర్ కోరారు.

# డ్యూటీలో ఉన్న ఉద్యోగులపై దాడి చేసిన వ్యక్తికి సంవత్సరం జైలు శిక్ష

తుర్కపల్లి, ప్రభాతవార్త :



డ్యూటీలో ఉన్న ఉద్యోగులపై దాడి చేసిన వ్యక్తికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.1500ల జరిమానాను విధిస్తూ భువనగిరి పీఆర్ఎల్‌జేఎఫ్‌సీఎం కోర్టు బుధవారం తీర్పునిచ్చింది. వివరాలలోకి వెళితే 2018 సంవత్సరంలో తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామ పరిధిలోని కర్షలగడ్డ తండాకు చెందిన గుగులోతు ప్రభాకర్ తండాలో ప్రభుత్వ వాటర్ ట్యాంకులో గల నీళ్ళను తండావాసులకు అందనివ్వకుండా చేస్తున్నాడని తండావాసులు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై మధుసూదర్‌రెడ్డి, పోలీసులతో కలిసి తండాకు వెళ్ళి పరిశీలిస్తున్న నేపథ్యంలో పోలీసు సిబ్బందిపై దాడి చేసినందుకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అట్టి కేసు పూర్తియ్యి జడ్జీ ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.1500ల జరిమానాను విధించినట్లు ఎస్సై రాఘవేందర్‌గౌడ్ తెలిపారు.

# వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి లేదంటే ఉద్యమిస్తాం

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

భారీ వర్షానికి నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, త్వరగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లేదంటే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్మేందుకు సిద్ధంగా కొనుగోలు కేంద్రాల వద్ద రాశులుగా కుప్పలుగా పోసి ఎప్పుడు కొనుగోలు చేస్తారో అనే ఆశతో కండ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న అన్నదాతలకు కన్నీటినే మిగిల్చింది అని, ఇటీవల వడగండ్ల వర్షానికి కూడా వడగండ్ల వర్ష ప్రభావ ప్రాంతాల్లో నష్టపోతే అప్పుడు ప్రభుత్వం రూ.10వేలు నష్ట పరిహారం చెల్లిస్తామని చెప్పి ఇంతవరకు చెల్లించకపోగా పోయినవి పోగా ఉన్న వడ్లు అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొస్తే కనీసం త్వరగా కొనుగోలు చేయలేని అసమర్థ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, ధాన్యం కొనుగోలు చేపట్టాలని, ఆత్మకూరు సబ్ మార్కెట్ యార్డులో ధాన్య రాశులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కట్టేకోల హన్మంతు గౌడ్, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ దొంతరబోయిన భాస్కర్, బూత్ ఎన్రోలర్ రంగస్వామి, వార్డు మెంబర్ ఎలిమినేటి మురళి, రైతులు ఎలగందుల యాదయ్య, బండ చంద్రయ్య, మజ్జిగ ఐలయ్య, నాగం పద్మారెడ్డి, ఎలిమినేటి తిర్మల్ రెడ్డి, మజ్జిగ ఎలెందర్, బండ శివాజీ, గడ్డం హరీష్, దిగోజు భరత్, ఎలగందుల పవన్ తదితరులు పాల్గొన్నారు.



## రాజాపేటలో గొర్రెల అభివృద్ధి పథకం లబ్ధిదారుల ఎంపికకు అవగాహన సదస్సు

**రాజాపేట ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో బుధవారం గొర్రెల అభివృద్ధి ప్రత్యేక పథకం ద్వారా ఎంపికైనా లబ్ధిదారులక బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అవసరమైన డాక్యుమెంట్లు, వాటాదనం, చెల్లింపు విధానం, లబ్ధిదారులు చనిపోతే నామిని ఇవ్వడం, గొర్రెల ఎంపికలో తీసుకోవాల్సిన సలహాలు, జాగ్రత్తలు వంటి విషయాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జైపాల్‌రెడ్డి, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్, మండల పశు వైద్యాధికారి చంద్రారెడ్డి, రఘునాథపురం పశువైద్యాధికారి భాస్కర్, రేణిగుంట గ్రామ సర్పంచ్ బూరుగు భాగ్యమ్మ, నరసాపురం సర్పంచ్ గోపాల రెడ్డి, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, సింగారం సర్పంచ్ కర్ల కర్ణాకర్‌రెడ్డి, వివిధ గ్రామాల గొర్రెల కాపర్ల సంఘం చైర్మన్లు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**రాజాపేట ప్రభాతవార్త:**



మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం తహసిల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. 12వ తేదీ ఏప్రిల్ 2019న, 31 ఆగష్టు 2018 నోటిఫికేషన్ ద్వారా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియామకం జరిగిందని, మూడు సంవత్సరాల కాలం ప్రొబేషనరీ కాలం పూర్తి కాగా అసెంబ్లీ సాక్షిగా మరొక సంవత్సరాన్ని ముఖ్యమంత్రి పెంచినట్లు, దీంతో ఈనెల 11వ తేదీ నాటికి నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం ముగిసిందని తెలిపారు. ఇప్పటికీ రెగ్యులర్ చేయలేదని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో అమలు చేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో ప్రతి కార్యదర్శి క్రియాశీలకంగా పని చేశారని రాజాపేట పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు పనిచేసిన నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించి రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు. లేనిపక్షంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 28వ తేదీ శుక్రవారం నుండి ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరవధిక నిరసన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. తహసిల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు పంపనున్నట్లు రవికుమార్ తెలిపారు.

## ముక్కుడుదేవులపల్లికి కొనుగోలు కేంద్రం మంజూరు

**ఆత్మకూర్ఎస్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**



ముక్కుడుదేవులపల్లి గ్రామానికి ధాన్యం కొనుగోలు కేంద్రం కావాలంటూ స్థానిక రైతులు మంగళవారం దంతాలపల్లి సూర్యాపేట రహదారిపై చేపట్టిన ఆందోళన ఫలించింది. ఎట్టకేలకు జిల్లా అదికారులు ముక్కుడు దేవులపల్లి గ్రామానికి ధాన్య కొనుగోలు కేంద్రం మంజూరు చేశారు. ఇస్తాలపురంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో సబ్ సెంటర్‌గా ముక్కుడుదేవులపల్లి గ్రామానికి అనుమతులు ఇచ్చారు. ఇస్తాలపురం గ్రామానికి చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రం కమిటీ ముక్కుడుదేవులపల్లి సెబ్ సెంటర్‌లో దాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. దాంతో ఎట్టకేలకు రైతులు చేసిన ఆందోళన ఫలించింది అని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్ర సెంటర్ అనుమతికి సహకరించిన తాసిల్దార్ పుష్పకు, ఎస్ఐ యాదవెందర్‌రెడ్డికి జిల్లా అదికారులకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తుండగా అడ్డుకున్న స్థానికులు

**ఆత్మకూర్ఎస్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామ శివారులో ఎస్వీ బోర్ వెల్ పంక్షన్ హాల్ యజమాని పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తుండగా స్తానికులు అడ్డుకున్న సంఘటన బుధవారం జరిగింది. సర్వే నెంబర్ 497లో ప్రభుత్వ భూమి పక్కన ఎస్వీ ఫంక్షన్ హాల్ ఉండగా పక్కను ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు కంచె వేయగా రెవెన్యూ అదికారులు అడ్డు చెప్పి కంచెను తొలగించారు. మళ్లీ బుధవారం అదే భూమిని సుమారు 20 గుంటలు ఆక్రమించి గోడ కడుతుండగా స్తానికులు అడ్డుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు రెవిన్యూ అధికారులు వచ్చి పనులు నిలిపివేశారు.

తహసీల్దార్ వివరణ: ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునే అంచనా యజమానిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసకుంటామని తాసీల్దార్ పుష్ప తెలిపారు.

## పల్లెపహాడ్‌లో కమాన్ పనులకు శంకుస్థాపన

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం పల్లెపాడు గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో కుంభం కృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారులు కుంభం వేణుగోపాల్‌రెడ్డి, జలంధర్‌రెడ్డిలు ఏర్పాటు చేస్తున్న కమాన్ పనులకు గ్రామ సర్పంచ్ సోక్కుల మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గ్రామానికి తమ వంతు సహాయంగా ఏదైనా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుగ్రీవాచారి, గురు శ్రీశైలం, సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా పాములపర్తి నరేష్‌చారి

**బొమ్మలరామారం ప్రభాతవార్త:**

మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన పాములపర్తి నరేష్‌చారి నూతన బీజేపీ ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం బొమ్మలరామారం మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా పని చేస్తున్నారు. పనితీరును గుర్తించి పాములపర్తి నరేష్‌చారిని నియోజకవర్గ కన్వీనర్‌గా నియమిస్తూ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వెంకటరమణ ఈ మేరకు బుధవారం నియామక జారీ చేశారు. ఈ సందర్భంగా నరేష్ చారి మాట్లాడుతూ.. మరింత బాధ్యత యుతంగా బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యలను సోషల్ మీడియా ద్వారా పోరాడుతానని అన్నారు. తన సేవలను గుర్తించి నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌కి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వెంకటరమణకి, బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావుకి, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాఘవులు కుటుంబానికి ఆర్థిక సాయం

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఇటీవల అక్కెనపల్లి రాఘవులు అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ వడ్డెపల్లి రవి బుధవారం రఘువులు దశదిన కర్మకు హాజరై, రాఘవులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. తొలుత గ్రామంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం పరిశీలించి రైతులను సమస్యలు అడిగితెలుసుకున్నారు. తడిసిన ధాన్యం ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కన్నెరబోయిన గంగరాజు, సీనియర్ నాయకులు వల్లంభట్ల రవిందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట మండలంలో వాటర్ క్యాన్ల పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య

**రాజాపేట ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని పారుపల్లి, కొత్తజాల, సింగారం, చల్లురు గ్రామాల్లో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య బుధవారం వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి గడపకు వాటర్ క్యాన్లు పంపిణీ చేస్తామని బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. రాజాపేట మండలం కొత్తజాల గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మీపతి, ఉపసర్పంచ్ పందరి మల్లారెడ్డి, మల్లయ్యు పాల్గొన్నారు.

# ప్రేమించి పెళ్లి చేసుకుని మోసం చేసిన భర్త

**ఆలేరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డు శాంతి నగర్‌లో బుధవారం రోజున ప్రేమించానని పెళ్లి చేసుకుని పాప పుట్టాక మొఖం చాటేసిన భర్త మైల మణికంఠ ఇంటి ముందు భార్యమైల బార్గవి తన బిడ్డతో కలిసి బర్త ఇంటికి తీసుకుపోవాలని కిరోసిన్ తో డబ్బా పట్టుకొని, ఇంటి ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. మద్దతుగా పలు మహిళా సంఘాల నాయకురాలు బాదిత మహిళలకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని చెప్పారు. అనంతరం బార్గవి మాట్లాడుతూ శాంతి నగర్‌లో తన ఇంటి పక్కనే ఉండే మణికంఠ తనని ప్రేమించానని వెంటపడి, వేదించే వాడని, నువ్వు లేకపోతే చనిపోతానని నన్ను భయపెట్టి లొంగతీసుకుని, రెండేల్లు సహజీవనం చేసిన తర్వాత మా ఇంట్లో వాళ్ళు ఒప్పుకోవడం లేరని వదిలిపెట్టాడు. గత్యంతరం లేక ఆ అమ్మాయి తల్లిదండ్రులు చూసిన పెళ్లి సంబందాన్ని ఒప్పుకొని పెళ్లికి సిద్ధమైంది. తీరా పెండ్లి రెండు రోజులు ఉంది అనంగా అమ్మాయి వద్దకు వెళ్లి నువ్వు నాతో సహజీవనం చేసిన పోటోలు వీడియోలు అన్ని ఉన్నవి నీవు నన్ను పెళ్లి చేసుకోకపోతే అవన్నీ బయటపెడతానని బెదిరించడంతో కన్నవాల్లు చూసిన పెళ్లిని కాదని ఇంట్లో వాల్లను ఎదిరించి ప్రేమించిన అబ్బాయిని నమ్మి పెళ్లి చేసుకుని వేరు కాపురం పెట్టారు. కొన్ని నెలలు సాఫీగా సాగిన వాల్ల కాపురం అమ్మాయికి ప్రెగ్నెన్సీ రావడంతో మొదలైన గొడవ, ప్రెగ్నెన్సీ వద్దని అబార్షన్ చేసుకోమని పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేసని మణికంఠ అమ్మాయి ససేమిరా ఒప్పుకోకపోవడంతో అమ్మాయి బార్గవిని వారి తల్లిదండ్రుల ఇంటి వద్ద వదిలిపెట్టి హైదరాబాద్ వెల్లడం జరిగింది. బార్గవి డెలివరీ అయ్యి పండంటి పాపకు జన్మనిచ్చింది. హైదరాబాద్ వెల్లిన మణికంఠ 15 నెలలు గడుస్తున్నా ఇంటికి రాకపోవడంతో కనీసం పాప పుట్టినప్పుడు కూడా





చూడ్డానికి రాలేదని పలుమార్లు పోన్లో సంప్రదించగా సంబందం లేదని ,చెప్పున్నాడని బోరున విలపించిన బార్గవి తనకు న్యాయం చేయాలని కోరుతూ చంటి బిడ్డతో కిరోసిన్ క్యాన్ పట్టుకుని మహిళా సంఘాల ఆధ్వర్యంలో అబ్బాయి మణికంఠ ఇంటి ముందు టెంట్ వేసుకొని నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. తనకు న్యాయం చేయాలని న్యాయం జరగని యెడల తన కూతురుతో కలిసి అబ్బాయి మణికంఠ ఇంటి ముందు ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అద్యక్షులు జాన్సీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిపి



**అర్వపల్లి 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు కో ఆర్డినేటర్ గౌసిద్దీన్, విబికె మన్నె సుజాత, మన్నె గోవర్ధన్, కందుకూరి సైదులు, గొల్ల నవీన్, మన్నె గురువయ్య, వీరాంజనేయులు, కొత్త రాజు తదితరులు పాల్గొన్నారు.

# వన నర్సరీని పరిశీలించిన ఎంపిడిఓ



**అర్వపల్లి 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో వన నర్సరీని బుధవారం ఎంపిడిఓ ఉమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలకు నీళ్ల పోసి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఉపేందర్‌రావు, కార్యదర్శి మాగి నాగయ్య, టిఏ దీపిక తదితరులు ఉన్నారు.

# గాయపడిని వారిని పరామర్శించిన అధికారులు, నాయకులు

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

అనంతారం పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో బుధవారం ప్రమాదవశాత్తు బస్తాలు కూలీ ఐదుగురు హమాలీలకు గాయాలు కాగా పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకువెల్లగా సంబంధిత అధికారులను సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆదేశించగా సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, తహసీల్దార్ శేషగిరిరావు, బీఆర్ఎస్ నాయకులు మామిడి అంజయ్య, మామిడి పరందాములు, అనాజిపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, సీఈఓ సైదులు, ఆసుపత్రి నందు ఉండి బాదితుల ఆరోగ్య



పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. బాదితుల కుటుంబాలను పరామర్శించారు.

# రైతు మెడకు ఉరితాలు బిగిస్తున్న పాలకవర్గాలు

**ఆలేరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**




సమీకృత వ్యవసాయం పేరుతో కార్పొరేట్ సంస్థలకు భూములను అప్పచెప్పుతూ రైతుల మెడలకు పాలకవర్గాలు ఉరితాలు బిగిస్తున్నారని ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ రైతుల స్వరాజ్య వేదిక కన్నెగంటి రవి సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు పట్టణంలో కన్వెన్షన్ హాల్‌లో జరుగుతున్న ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రతినిధుల మహాసభలో పాల్గొని మాట్లాడారు. బుధవారం రెండవ రోజుల ప్రతినిదుల మహాసభ ప్రారంభం అయింది. ముందుగా ఏఐకేఎంఎల్ జెండాను రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడాల బిక్షపతి ఎగురవేశారు. రాష్ట్ర కార్యదర్శి గౌనిఐలన్న అమరవీరులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం ఆహ్వాన సంఘం అద్యక్షులు కూలి సంఘం విప్లవాల జిల్లా ఉమ్మడి నల్గొండ జిల్లా ఆలేరులో జరుపుకోవాలని మరింత ఉత్తేజాన్ని నింపుతుందని భవిష్యత్తుకు రైతాంగ ఉద్యమానికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం దరణి పేరుతో సంస్కరణ తెచ్చి భూమి కలిగిన యజమాని రైతుగా గుర్తిస్తున్నారని సాగు చేసుకునే రైతులను రైతుగా గుర్తించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు బూములను పట్టాలు ఇవ్వకుండా నిత్యం గిరిజనులపై ఆదివాసులపై ప్రభుత్వం దమనకాండ కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన పంటకు రైతే ధర నిర్ణయించే విధంగా చట్టాలు రావాలని అప్పుడే నిజమైన రైతే రాజు అవుతాడని అన్నారు. ఇందుకోసం భారత రైతాంగం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# పోలీస్ స్టేషన్‌లో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల వినతిపత్రం

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**



తమ ప్రొబేషన్ పీరియడ్ 4 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్ రెగ్యులర్ చెయ్యనందుకు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిరసన కార్యాచరణలో భాగంగా ఈ నెల 28 నుండి సమ్మెకు వెళ్తున్నామని, సమ్మెకు సహకరించాలని బుధవారం జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అద్యక్షులు దారవత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కార్యదర్శులు స్టేషన్ హౌజ్ అధికారి యాదగిరికి వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు దివ్యబారతి, కవిత, లావణ్య, విజయ్, శ్రవణ్, రమేష్, సతీష్, సోమయ్య, అఖిల్, చంద్రశేఖర్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టుఫీసులలో ఈ నెల ఆసరా పెన్షన్ చెల్లింపులు షురూ

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

మార్చి నెలకు సంబంధించిన ఆసరా పెన్షన్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని సూర్యాపేట డివిజన్ పోస్టల్ సూపరిడెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సూర్యాపేట, మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో గల సూర్యాపేట ప్రాంత పోస్ట్ ఆఫీసులలో వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగుల, చేనేత, గీత కార్మికులకు ఆసరా పెన్షన్లు నేటి నుండి వారం రోజుల పాటు చెల్లింపులు చేయబడుతుందని అన్ని గ్రామ పంచాయితీలలో పోస్ట్ ఆఫీస్ వారు పెన్షన్ చెల్లింపులు చేస్తారని కావున పెన్షన్ దారులు పోస్ట్ ఆఫీస్‌లకు వెల్లి పెన్షన్ తీసుకోవలసిందిగా



కోరుతున్నామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని త్వరితగతిన పెన్షన్ తీసుకోవాల్సిందిగా పోస్టల్ సూపరిటెండెంట్ విజ్ఞప్తి చేశారు.

# పేద ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 26:**

పేద ప్రజల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ భరోసాగా ఉందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవూర, తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు 14,59,000 రూపాయల విలువల గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, జటావత్ రవినాయక్, పోతుగంటి తిరుమల్, షేక్ బషీర్, మంద రఘువీర్, కాటు కృష్ణ, సర్పంచ్‌లు బాలవర్ధిరాజు, శంకర్, శంకర్, , శ్రీకార్‌నాయక్, రమావత్ రాజేష్‌నాయక్, హేమనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : యడవల్లి విజయేందర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 26:**

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ 2వ వార్డులో ఎమ్మెల్యే భగత్ సీడీఎఫ్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, దళిత బంధు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి యావత్తు దేశం తెలంగాణ వైపు చూసేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ సలహాదారులు వెంపటి శంకరయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ యడవల్లి మహేందర్‌రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, చాపల సైదులు, అక్బర్ ఖాన్, జాంగీర్, జానీ, అన్వర్‌ఖాన్, యాకూబ్, అంజద్‌ఖాన్, శ్రీను, సర్వర్, మహ్మద్ హుస్సున్, సర్వర్, వజ్జ కొండలు, రహిమత్ ఖాన్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయి

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 26:**



మైనార్టీల రిజర్వేషన్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని నాగార్జునసాగర్ నియోజకవర్గ ముస్లీం మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహర్ మొయినుద్దీన్ అన్నారు. బుధవారం హాలియాలో ఏర్పాటు చేసిన ముస్లీం మైనార్టీల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమీత్ సా బీజేపీ విజయోత్సవ సభ చేవేళ్లలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బుధవారం హాలియాలో ఏర్పాటు చేసిన ముస్లీం మైనార్టీల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమీత్ సా బీజేపీ విజయోత్సవ సభ చేవేళ్లలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లీం రిజర్వేషన్లు రద్దు చేస్తామని తెలపడం సమంజసం కాదన్నారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజ్యాధికారం సాధించాలని కలలు గటుం న్నారన్నారు. ఇంత జరుగుతున్నా తెలం గాణ ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే స్పందించకపోవడం గమనార్హమన్నారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా దొంగ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ముస్లీంకు 12 శాతం రిజర్వేషన్ కల్పించి అభివృద్ధి తోడ్పడాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మైనార్టీ పెద్దలు నసీరుద్దీన్, హమీద్, మస్తాన్, అలీ, అబ్రార్, ఎన్ఎస్‌యూఐ నాయకులు సాజిద్, యువజన కాంగ్రెస్ అజ్జు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రవీందర్‌కుమార్**

**పెద్దఅడిశర్లపల్లి,ఏప్రిల్26ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాము.మండలంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు.బుధవారం నాడు మండలంలోని భీమనపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రవీందర్‌కుమార్ చేతుల మీదగా ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బాంధవుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్. రైతుల పక్షపాతిగా రైతులను రాజుగా చేయాలని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాడని తెలిపారు. రైతులు పొలాల వద్దనే ధాన్యాన్ని ఆర పెట్టుకొని తేమ శాతం 17 వచ్చే విధంగా చేసుకొని ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకరావాలని అన్నారు.నాణ్యతతో కూడిన ధాన్యం తీసుకొచ్చి నిర్వాహకులకు సహకరించాలని అన్నారు.వరి మొదటి రకం ధాన్యం 2060 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు.రైతులు మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రతిగ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాము.రైతులు ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వంగాల ప్రతాప్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీఅర్వపలి నరిత నర్సింహ్మ,మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్,మార్కెట్ కమిటి సభ్యులు యర్ర యాదగిరి.బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, పాల్వాయి రంగారెడ్డి,కర్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణపై బిజెపి వివక్ష : సిపిఐ

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఇంటింటికి సిపిఐ ప్రచారంలో భాగంగా 11వరోజు కొండమల్లేపల్లి మండలంలోని చిన్నఅడిశర్లపల్లి, డిఎం కుంట, చింతకుంట్ల, కొర్రతండా, ఫకీర్‌పురం, వర్ధమాన్ గూడెం, చెన్నమనేనిపల్లి, పెండ్లిపాకల, గుడి తండా, చింతచెట్టు తండా, దోన్యాల, మల్లేపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి దేశ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతి ఇవ్వకుండా తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. నిరుద్యోగ భృతి చెల్లించాలని, రైతులకు వెంటనే లక్ష రూపాయలు రుణమాఫీ అమలు చేయాలని, డబుల్ బెడ్‌రూంలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గిరిజన సమాఖ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.వెంకటరమణ; రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనుద్దీన్, మల్లేపల్లి మండల పార్టీ కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె.జయరాములు, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, పి.శ్రీను, మండల సహాయ కార్యదర్శి పి.శేఖరాచారి, సోమ్లా, కల్లు చరణ్‌రెడ్డి, ఎ.మల్లయ్య, వి.గణేష్, గంగిడి రాంరెడ్డి, సురిగి వినయ్, శంశోద్దీన్, వి.శ్రీకాంత్, గొడుగు శ్రీను, వహాబ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వీరబ్రహ్మేంద్రస్వామి 20వ వార్షిక కళ్యాణమహోత్సవం

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 26:**

అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 20వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వహాకులు బుధవారం ఒక ప్రకటనల తెలిపారు. కళ్యాణమహోత్సవం సందర్భంగా తెల్లవారుజామున గణపతి పూజ, స్వామి వార్ల అభిషేకములు, పుష్పార్చనలు, పుణ్యాహావాచక కంకణాధారణ, ఉత్సవ మూర్తులకు ఎదురుకోల్లు అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం శ్రీ బాలాజీ రైస్ మిల్ కొత్తపల్లి వారి అధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సాయంత్రం గ్రామ వీధుల్లో స్వామివారి ఊరేగింపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ నిర్వహాకులు తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని వినతి

**పెద్దఅడిశర్లపల్లి,ఏప్రిల్26ప్రభాతవార్త:**



గ్రామపంచాయితీలో పని చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని మండలంలోని ఎంపి డివో,తహశీల్దార్,ఎ ంపీపీకి, గుడి పల్లి ఎస్ఐకు పంచాయతీ కార్యదర్శులు వినితి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్‌గా మార్చాలని మండల కార్యదర్శులందరు ఈ నెల 28 నుంచి సమ్మెకు వెళ్తుండగా ముందస్తు సమాచారంగా మండలంలోని ఎంపీపీ, తహశీల్దార్,ఎంపిడివో,ఎస్ఐలకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించి ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని అన్నారు.మాయొక్క న్యాయ పరమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ నెల 28 నుంచి నిధులు పరిష్కరించి సమ్మెకు వెళ్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17200 మంది రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో దేవరకొండ డివి జన్ రేషన్ డీలర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో తాము ప్రజలకు దగ్గరగా ఉంటూ చాలీచాలని కమిషన్‌తో కుటుంబాలను నెట్టుకొస్తున్న రేషన్ డీలర్లకు నెలకు రూ.30వేల నుంచి రూ.40వేల వరకు గౌరవ వేతనం చెల్లించాలని కోరారు. సిఎం కెసిఆర్ రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మే నెల 1న నార్కెట్‌పల్లిలో నిర్వహిస్తున్న ఉమ్మడి రేషన్ డీలర్ల సమావేశానికి ప్రతిరేషన్ డీలర్ విధిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, వివిధ మండల డీలర్ల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మల్లేష్, నరేందర్,

## తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



మండలంలోని చిన్నకాపర్తి, వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు. వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు అధైర్య పడవద్దని, ధాన్యాన్ని ఆరబెట్టాలని సూచించారు. వర్ష సూచనలు ఉండడం వల్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి, ఆర్ఐ మహ్మద్ అబ్దుల్ రఫీ, బొంతల అంజిరెడ్డి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి: సీపీఎం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

గ్రామాల్లో యాసంగి ధాన్యం విక్రయించేందుకు పీఏసీఎస్, ఐకెపి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవకతవకలను సరిచేసి రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. మండలం లోని చిన్నకాపర్తి, తాళ్లవెల్లంల, ఉరుమడ్ల, ఆరెగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రల్లో అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని వారు పార్టీ నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం భూమి లీజు పేరుతో ప్రతి రైతు వద్ద క్వింటాలుకు రూ. 1



వసూలు చేయడం విచారకరమన్నారు. కాంటా వేసిన ధాన్యాన్ని లారీ ఎగుమతి చేసి రైసు మిల్లుకు పంపిస్తే లారీని శుభ్రపర్చడానికి రైతుల నుండి రూ. 200 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రలకు గోనె సంచులు సరఫరా చేయకపోవడంతో, రంధ్రాలు పడినవి వాడడంతో వడ్లు రాలిపోతున్నాయనే కారణాలతో బస్తాకు 50 గ్రాముల నుండి 150 గ్రాముల వరకు ధాన్యంగా అదనంగా తూకం వేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని డీసీఎస్‌వో వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ రుద్రారపు భిక్షపతిలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, ఐతరాజు నర్సింహ, పామనగుల్ల అచ్చాలు, మెట్టు నరసింహ, నకిరేకంటి రాములు, కోనేటి రాములు, లోడె విష్ణుమూర్తి, ఇద్దయ్య, హనుమయ్య, దశరథ, యాదయ్య, గోపాల్, బెలిజ మల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్తమ్మ మృతికి పద్మశాలి సంఘం సభ్యులు నివాళి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



చిట్యాల పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన నామని సత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం విషయం తెలుసుకున్న చిట్యాల భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సభ్యులు జెల్ల మనోహర్, జెల్ల సత్తయ్య, తడక మురళి, ఇనుగంటి కృష్ణయ్య, మిర్యాల సత్యనారాయణ, నామని శివలింగం, గంజి గోవర్ధన్‌లు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాడ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి సచివాలయ భవనాలే దిక్సూచి : ఎమ్మెల్యే పైళ్ల

బీబీనగర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే సచివాలయం దిక్సూచిగా ఉంటుందని, అదే లక్ష్యంతో గ్రామ గ్రామాన పంచాయతీ భవనాల నిర్మాణం కోసం సిఎం కేసిఆర్ నిరంతరం పాటుపడుతున్నాని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మహదేవపురం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనుల శంఖుస్థాపన బుధవారం నిర్వహించగా ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల ప్రభాకర్, మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, సింగిల్‌విండో డైరెక్టర్లు సంకూరి నాగరాజు, సర్పంచు దేవరకొండ వేణుగోపాల్, ఆలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఉప సర్పంచు అనిత



ప్రభాకర్, వార్డు సభ్యులు వెంగల భాస్కర్‌రెడ్డి, మునిగాల మధు, మునిగాల సంజీవ, దండెం వెంకటేశం, పంజాల రమేష్, ఎలిమినేటి స్వామిరెడ్డి, వెంగల ప్రతాప్‌రెడ్డి, బాదిని ఆంజనేయులు, ఆకుల బాలక్రిష్ణ, పచ్చిమట్ల వంశీ, ఆకుల సాయికుమార్, వెంగల భాను ప్రకాష్‌రెడ్డి, పచ్చిమట్ల పరమేష్‌గౌడ్, ఆకుల అభిలాష్, మునిగాల మధుసూదన్ తదితరులున్నారు.

## ఆపత్కాలంలో అండగా నిలిచిన సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

పెన్‌పహాడ్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నారాయణగూడెం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో హమాలీలు లారీలో లోడ్ వేస్తుండగా బస్తాలు కూలీ ఐదుగురు గాయపడగా వీరిని సూర్యాపేట ప్రభుత్వం ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వారి కుటుంబ సబ్యులను పరామర్శించి బాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేవతి పరందాములు, బీఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు కట్ల నాగార్జున, మైనార్టి సెల్ అద్యక్షులు షేక్ మస్తాన్, బాదిత కుటుంబ సబ్యులు మామిడి శేఖర్, మామిడి పెద్ద లక్ష్మయ్య, ఉప్పరి ఎల్లమ్మ, ఉప్పరి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

బీబీనగర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకుని మద్దతు ధర పొందాలని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడి లు అన్నారు. బీబీనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పడమటి సోమారం, మక్త అనంతారం, వెంకి ర్యాల, పల్లెగూడెం, రుద్రవెల్లి, రాఘవాపురం, చిన్నరావులపల్లి, బట్టుగూడెం, గుర్రాలదండి, నీలుతండా, మాదారం, రావిపహాడ్, ముగ్దుంపల్లి, గొల్లగూడెం గ్రామాల్లో బుధవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గోళి పింగల్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణ, డైరెక్టర్లు పంజాల సత్తయ్య, బద్దం అంజిరెడ్డి, జిట్ట నర్సిరెడ్డి, బానోతు మధునాయక్, సుర్కంటి బాల్‌రెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, సంకూరి నాగరాజు, ఆయా గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు తదితరులున్నారు.

## డి.నాగారం బ్రాంచ్ తపాలా కార్యాలయాన్ని సందర్శించిన హైద్రాబాద్ పోస్టు మాస్టర్ జనరల్ విద్యాసాగర్‌రెడ్డి

చౌటుప్పల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం డి.నాగారం బ్రాంచ్ తపాలా శాఖ కార్యాలయాన్ని బుధవారం హైద్రాబాద్ పోస్టు మాస్టర్ జనరల్ పి.విద్యాసాగర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం కోసం పోస్టాఫీసు సేవలను మరింత విస్తరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆసరా పెన్షన్ కోసం వచ్చిన వృద్ధులు, వికలాంగులతో ఆయన కాసేపు ముచ్చటించారు. పెన్షన్ దారులకు అందిస్తున్న సేవలను ఆయన ఈ సందర్భంగా తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైద్రా బాద్ రీజియన్ అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్‌కుమార్, నరహరి, ఉమ్మడి జిల్లా తపాలాధికారి కె.రఘునాథ్ స్వామి, నల్లగొండ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ ఎం.బుచ్చిబాబు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ బి.ప్రజాపతి తదితరులున్నారు.

## తడిసిన ధాన్యంను పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : సిపిఎం

చౌటుప్పల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

అకాల వర్షాంకు తడిసిన వరి ధాన్యంను పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం మున్సిపల్ కమిటీ అధ్యక్షులు బండారు నర్సింహా, ఎండి.పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. మంగవారం రాత్రి కురిసిన వర్షాంకు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు పోసిన వరి ధాన్యం తడిసి ముద్ద అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే బుధవారం మార్కెట్ యార్డును సందర్శించి తడిసిన ధాన్యంను వారు పరిశీలించారు. ప్రభుత్వం తస్వరం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం నాయకులు ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, ఉష్కాకుల శ్రీనివాస్, అరిగె బీరప్ప, పిసాటి శంకర్‌రెడ్డి తదితరులున్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని అంగన్‌వాడి కేంద్రాలు 3,4,4,6,11 కేంద్రాలకు చెందిన టీచర్లు శాంతినగర్‌లోని ఏరియా అంగన్‌వాడి కేంద్రంలో 5 సం.రాలు పూర్తి చేసుకున్న పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టి.శోభారాణి మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం అనేక పౌష్టిక ఆహారాలను అందిస్తుందన్నారు. ఐదేళ్ల పూర్తి అయిన వారిని వెంటనే ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయించాలన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు ప్రొగ్రెస్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష పరమేష్, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, సుల్తాన్ రాజు, అంగన్‌వాడి టీచర్లు సంధా య్రాణి, రూహిన్ సుల్తానా, ఫర్హీన్ సుల్తానా, అయిలమ్మ, పార్వతమ్మ, ఆయాలు, తల్లులు, గర్భిణీలు తదితరులున్నారు.



# అకాల వర్షాలతో నష్టపోతున్న రైతులు

## -ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి : సీపీఎం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఇప్పటికి గ్రామాల్లో ఐకేపీ ద్వారా ధాన్యం కేంద్రాలను ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలతో ధాన్యం తడిసి, రైతులు నష్టపోతున్నారని, వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ల గ్రామంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో



ప్రారంభించక పోవడంతో, గత నెల రోజులుగా రైతులు వరి ధాన్యాన్ని మార్కెట్‌లోకి, ఐకేపీ కేంద్రాల వద్దకు తెచ్చి, అరపోసి, కొనుగోళ్ల కోసం పడిగాపులు పడుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు మద్దతు ధర వస్తున్నప్పటికీ, ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో, అకాల వర్షాలతో కళ్ళాలలో ధాన్యాన్ని కాపాడుకోవడం రైతులకు ఇబ్బందిగా మారడంతోపాటు, ధాన్యం తడిసి, నాణ్యత దెబ్బ తిని, మిల్లర్ల తరుగు పేరుతో రైతులను నష్టపరిచే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టార్పిన్లు, కాంటాలు, రవాణ్యా వసతులు కల్పిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న ఆచరణలో ఇప్పటి వరకు రైతులకు టార్పిన్లు అందించడంలో సకాలంలో మార్కెట్లను, ఐకేపీ కేంద్రాలను ప్రారంభించటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు నేరుగా దళారులకు విక్రంచటమే, మేలని తక్కువ ధరకు విక్రయించి నష్టపోతు న్నారని అన్నారు. వెంటనే గ్రామాలలో ఐకేపీ కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు కేంద్రాలలో కనీస వసతి ఏర్పాటు చేయడంతోపాటు, జాప్యం లేకుండా, టార్పిన్లు, కంటాలు, రవాణా సౌకర్యం కల్పించి, కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, టి.యాదయ్య, బి.ఐలయ్య, బి.మల్లయ్య, ఎండి.ఇస్మాయిల్, బి.మల్లేష్, ఎం.నరసయ్య, బి.పాపయ్య, బి.సత్తమ్మ, బి.సునంద, ఎన్.నవీన్, పి.రాకేష్, టి.రంగయ్య, కే.బిక్షం, కే.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్


నల్లగొండ టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్జాలబావిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్య ంలో ఏరా ్పటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు విక్రయించిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీ నిర్వహించి బిల్లులు వెంటనే సమర్పించాలని, చెల్లింపులు త్వరితగతిన చేయాలని సూచించారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి నాగేశ్వరరావు ఉన్నారు.

# అందుబాటులో ఆధునిక వైద్యం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. క్యాన్స ర్, అంకాలజీతో సహా అన్ని ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చాయన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో ట్రస్మా నిర్వహించిన విద్యా సదస్సు లో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఏకకాలంలో 8 మెడికల్ కళాశాలలు మంజూరు చేయడంతో పాటు వచ్చే విద్యా సంవత్స రంలో మరో 9 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయబోతున్నట్లు సాహసం ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. హెల్త్ కార్డులు అవసరం లేకుండానే ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఆధునిక వైద్యం అందుబాటులో ఉందన్నారు. అటువంటి సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మెడికల్ కళాశాలల ఏర్పాటు ద్వారా ప్రతి జిల్లా కేంద్రంలో వందలాది మంది ప్రభుత్వ డాక్టర్లు అందుబాటులో ఉన్నారన్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే ఆరోగ్యంతో పాటు జేబు ఖాళీ అవుతుందన్న విషయాన్ని విస్మరించరాదన్నారు. విద్యా రంగంలోనూ విప్లవాత్మక మార్పులు సంభవించడానికి ముఖ్యమంత్రి ముందు చూపే నిదర్శనమన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసు ్తన్న వారికి ప్రొఫెషనల్ ట్యాక్స్ ఉత్పనం కాదన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులకు మంత్రి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు యానాల ప్రభాకర్‌రెడ్డి, కందాల పాపిరెడ్డి, బిఆర్ఎస్‌నేత సుంకరి మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే

్రరాజాపేట ప్రభాతవార్త:

రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కేసీఆర్ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రస్తుత వాతావరణ మార్పుల వల్ల తేమగా ఉన్న ధాన్యాన్ని కూడా తీసుకుంటారని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సి న అవసరం లేదని ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం రాజాపేట మండలం పుట్టగూడెం తండా గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ.. పుట్టగూడెం గిరిజన వాసులు పూర్తిగా పంటల సేద్యంపైనే ఆధారపడి ఉంటారని, ఇదే గ్రామంలో సుమారు 500 లారీల ధాన్యం పంట పండుతుందని



అన్నారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గిట్టుబాటు ధరను చెల్లిస్తుందని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు రైతులకు అవసరమైన వసతులను కేంద్రాల వద్ద ఏర్పాటు చేసినట్లు వివరించారు. రైతు ప్రభుత్వంగా పేరు పొందిన కేసీఆర్ రైతే రాజుగా ఉండాలనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని గొంగిడి సునీత చెప్పారు. పంట సేద్యం మొదలుకొని శ్రమించిన పంటను అమ్ముకునే వరకు అడుగడుగునా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అండగా, రక్షణగా నిలుస్తున్నారని వివరించారు. రేణికుంట పిఏసిఎస్ పరిధిలోని పుట్టగూడెం, రాజాపేట, పాముకంట, సింగారం, కుర్రారం, పారుపల్లి, బొందుగుల సోమారం, దూది వెంకటాపురం, నేమిల, రఘునాధపురం, చల్లూర్, బేగంపేట, రేణికుంట, నర్సా పురం వది ధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రేణిగుంట పీఎసిఎస్ చైర్మన్ చింతలపురి భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాకళ్ల ఉపేందర్, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూర్తి వెంకట్‌రామ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, సట్టు తిరుమలేశ, బిల్ల శ్రీనివాసులు, ఆర్కాల గాల్‌రెడ్డి, జాల రామ్‌రెడ్డి, మాజీ మండల ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, గుంటి కృష్ణ, మడోతు దేవి, రాములు, రాణి, మోత్కుపల్లి ప్రవీణ్, సంధిల భాస్కర్ గౌడ్, బెడిద వీరేశం, గౌటే లక్ష్మణ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ డైరెక్టర్లు, బిక్షపతి, నర్సి ంలు, నర్సి ంగ్, గోపాల్ రెడ్డి, కృష్ణ, నాగరాజు, ప్రభాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, భాగ్యమ్మ, నరసమ్మ, ఏవో మాధవి, ఏఈవోలు, పిఎసిఎస్ ఉద్యోగులు సిల్వేరు శేఖర్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్రహించిన రైతులు..స్తంభించిన ట్రాఫిక్

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

యాసంగి సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటినప్పటికీ మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్‌యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో వంద లాదిగా ధాన్యం రాసులు పేరుకపోయాయి. అకాల వర్షం భయపెడుతున్నప్పటికీ రైతులు బిక్కుబిక్కుమంటూ ధాన్యం రాసుల వద్దనే రాత్రి పగలు కాపలాకాస్తున్నారని బుధవారం అగ్రహించిన రైతులు రోడ్డు ఎక్కారు. కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపై రైతులు ధర్నా చేపట్టడంతో ట్రాఫిక్‌కు తీవ్ర



అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ చిలుకల వెంకన్నయాదవ్ మాట్లాడుతూ కాంటాలు ప్రారంభించిన నాటి నుండి ఇప్పటి వరకు కేవలం పదిశాతం ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని, కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన గన్నీ బ్యాగ్స్, మంచినీరు, నీడలేక పోవడం తదితర మౌళిక వసతుల కల్పనలో నిర్వాహకులు విఫల మయ్యారన్నారు. మార్కెటింగ శాఖ అధ్వర్యంలో క్యాంటిన్ ఏర్పాటు చేసి రైతులకు రూ.20లకే భోజనం అందించడంతో పాటు, త్వరితగతిన కాంటాలు వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అక్కడికి చేరుకున్న పోలీసులు రైతులతో మాట్లాడి ధర్నాను విరమింపజేసి ట్రాఫిక్‌ను క్లీయర్ చేశారు.